# త్వరలో వైద్య కళాశాలకు శంకుస్థాపన

భువనగిరి/యాదగిరిగుట్ట ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ యాదాద్రి భువనగిరి జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేసిన నేపథ్యంలో మెడికల్ కాలేజీ, అనుబంధ ఆసుపత్రి ఏర్పాటు స్థల ఎంపికపై మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, టిఎస్ ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, హెల్త్ సెక్రెటరీ రిజ్వి, ఇఎన్‌సి గణపతి రెడిన, వైటిడిపి వైస్ చైర్మన్, సీఈఓ జి.కిషన్‌రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,


2లో...




# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 22, జూలై 2023 | 16 పేజీలు

# అధికారులు అప్రమత్తం

- అత్యవసరమైతేనే అధికారులకు సెలవులు
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లాలో 588.3 మి.మీ వర్షపాతం



2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లా యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమైంది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశారు. అత్యవసరమైతేనే అధికారులకు సెలవులు ఇస్తామని కలెక్టర్ వెంకట్రావ్ స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తుండడంతో చెరువుల్లోకి వరద నీరు చేరుతుంది. చెరువులు ఇప్పుడిప్పుడే జలకళను సంతరించుకుంటున్నాయి, పురాతన భవనాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు వర్షాలకు నాని కూలే అవకాశం ఉన్నందున ఆయా మండలాల్లో అధికారులు గుర్తింపు చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ బడుల బలోపేతానికి..
# చర్యలు

**'శాలసిద్ధి' పేరిట వినూత్న కార్యక్రమం**

**వివరాల సేకరణ...**

**అవసరాల మేరకు చర్యలు**

ప్రభాతవార్త-నల్లగొండ

ప్రభుత్వ బడుల బలోపేతానికి యంత్రాంగం చర్యలు చేపడుతోంది. 'శాలసిద్ధి' పేరిట వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సమాచారాన్ని సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమగ్ర వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాల్సి ఉంది. శాలసిద్ధి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తే ఆతర్వాత జాతీయ స్థాయిలో ఏ పాఠశాలకు సంబంధించిన వివరాలనైనా తెలుసుకోవచ్చు. బడులకు సంబంధించి బాహ్య, అంతర మూల్యాంకనాల ఆధారంగా గ్రేడింగ్స్ ఇస్తారు. తద్వారా వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టారు.



2 లో..

# సమస్యల వలయంలో.. వసతి గృహం

- అధ్వాన్నంగా మరుగుదొడ్ల పరిస్థితి
- కంపుకొడుతున్న బాత్‌రూమ్స్
- పచ్చని నాచుతో వాటర్ ట్యాంకుల దర్శనం
- సంవత్సరాలుగా పాడైన సిసి కెమెరాలు , సోలార్ సిస్టమ్
- తాగునీరు లేక విద్యార్థుల అవస్థలు
- పట్టింపులేని హాస్టల్ వార్డెన్











2లో...



2లో...

# సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు**

సూర్యాపేట, జనవరి 21,ప్రభాతవార్త: జిల్లాలో సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ఎఫ్‌సిఐకి అందించాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో



# ఎన్నికల నిర్వాహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**: జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

2 లో..

# అధికారులు అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెతో పారిశుధ్య పనులు స్తంభించి పోయాయి. వర్షాలకు నీరు రహదారులపై నిల్వ ఉండడంతో తొలగించే చర్యలు చేపట్టారు. మురుగు కాలువలను శుభ్రం చేసి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ప్రజలకు వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశాలతో మండల స్థాయిలో అధికారులు ఆయా పనుల్లో నిమగ్నమయ్యారు. మూసీ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలను అప్రమత్త ం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతే కాకుండా కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మరో రెండు, మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నందున రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయితీరాజ్ శాఖ అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని, వరద ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి ప్రవాహాలు, రోడ్ల నాళాలపై నుండి ప్రవహించే ప్రాంతాల్లో రెడ్ ఫ్లాగ్, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించడంతో జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను గుర్తిస్తున్నారు. భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయం నిమిత్తం 24/7 కాల్ సెంటర్‌ను కలెక్టర్ కార్యాలయ ంలో ఏర్పాటు చేశారు. ప్రజల అత్యవసర సహాయానికై 62814 92368కు సంప్రదించి సహాయం పొందవచ్చు. సమస్యలు తలెత్తితే ప్రజలు కాల్ సెంటర్ నెంబర్‌కు ఎప్పుడైనా సంప్రదించవచ్చు. ముందస్తుగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇదిలా ఉండగా ఈ నెల 20 ఉదయం 8:30 గంటల నుండి 21వ తేదీ ఉదయం 6 గంటల వరకు సూర్యాపేట జిల్లాలో 588.3 మి.మీ వర్షపాతం నమోదైంది. నూతనకల్‌లో 66.5 మి.మీ, మోతెలో 54.7 మి.మీ, తిరుమలగిరిలో 54 మి.మీ, నాగారం మండలంలో 49.2 మి.మీ, జాజిరెడ్డిగూడెం మండలంలో 43.3 మి.మీ, ఆత్మకూరు(ఎస్) మండలంలో 36.8 మి.మీ, మద్దిరాల మండలంలో 34.6 మి.మీ, తుంగతుర్తిలో 32.5 మి.మీ, సూర్యాపేటలో 25.3 మి.మీ, నడిగూడెంలో 23.5 మి.మీ, చివ్వెంలలో 23.2 మి.మీ, అనంతగిరి 20.4 మి.మీ, మునగాల 19.3 మి.మీ, పెన్‌పహాడ్ 19.2 మి.మీ, హుజూర్‌నగర్ 18.5 మి.మీ, గరిడేపల్లిలో 17.3 మి.మీ, కోదాడ 16.3 మి.మీ, నేరేడుచర్ల 10. 6 మి.మీ, మఠంపల్లి 6 మి.మీ, చిలుకూరు 5.8 మి.మీ, చింతలపాలెం 5.5 మి.మీ, పాలకవీడు 4.8 మి.మీ, మేళ్లచెరువు 1 మి.మీ వర్షపాత నమోదైంది. జిల్లాలోని 23 మండలాల్లో 588.3 మి.మీ వర్షపాతం నమోదు కావడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ప్రజలు ఉపశమనం పొందారు. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. కాగా మూసీ ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి శుక్రవారం 4970 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టులోకి ఔట్‌ఫ్లో 5205 క్యూసెక్కులు వస్తుండగా ఇన్‌ఫ్లో 4861 క్యూసెక్కులని అధికారులు పేర్కొన్నారు. సందర్శకులు ప్రాజెక్టులో నీటి ప్రవాహాన్ని వీక్షిస్తున్నారు.

# సమస్యల వలయంలో వసతిగృహం

మునుగోడు జూలై 21 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వంవసతి గృహాలను ఏర్పాటు చేసింది. పాలకుల పర్యవేక్షణ వల్లనో, అధికారుల నిర్లక్ష్యంతో మునుగోడు మండలపరిధిలోని ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహం సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతోంది. శుక్రవారం ప్రభాతవార్త పరిశీలనలో ఒళ్లు గగుర్పొడిచే నిజాలను చవిచూసింది. వసతిగృహంలో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ విధులకు రాకపోవడంతో ప్రస్తుతం పని చేస్తున్న వర్కర్‌కూడా విధులకు హాజరు కాకుండా తమ క్రింద మరో వర్కర్‌ను పెట్టుకొని పని చేయించడం చూస్తుంటే వర్కర్లదే ఇష్టారాజ్యంగా అన్నట్లుగా ఉంది. తూతూ మంత్రంగా వసతి గృహ వార్డెన్ విధులకు హాజరవుతూ పట్టింపులేకపోవడం గమనార్హం. విద్యార్థులకు కనీసం తాగునీరు లేకపోవడం గమనించదగ్గ విషయం. సంవత్సరాలుగా వాటర్ ట్యాంక్‌లను క్లీన్ చేయకపోవడంతో ట్యాంక్‌లో పచ్చనినాచు పేరుకుపోయింది. అదే వాటర్‌తో విద్యార్థులు స్నానాలు చేయాల్సిన పరిస్థితి దాపురించింది. అరకొర స్నానాల గదుల్లో వాటర్ ట్యాప్స్ పని చేయకపోవడంతో ఆరుబయటే స్నానాలు చేసే దుస్థితి పలువురు విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. నెలలుగా మరుగుదొడ్లలో పని చేయని వాటర్ ట్యాప్స్‌తో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా మారి కంపు కొడుతుంది. వసతులు పొందే గదులలో కిటికీలు మరమ్మతులకు గురయ్యాయి. భవనంపై అంతస్తులో బాల్కనీ స్లాబ్ బెచ్చలు ఊడిపడటంతో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. వసతిగృహంలోని సోలార్ సిస్టమ్ పని చేయకపోవడంతో రాత్రిపూట విద్యుత్ లేని సమయంలో విద్యార్థులు ఉడకపోతతో చదవలేకపోతున్నామని, అలాగే నిద్రలేక మేల్కొవాల్సి ఉండాల్సి వస్తుందని వాపోతున్నారు. సంవత్సరాలుగా సిసి కెమెరాలు పాడై పోయాయి. వసతిగృహంలో పర్మినెంట్ వాచ్‌మెన్ లేకపోవడంతో రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులురాళ్లు రువ్వుతున్నారని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఇన్ని సమస్యలతో వసతిగృహం విలవిలలాడుతుంటే కనీసం పట్టింపు లేకుండా వసతిగృహం అధికారి ఉన్నతాధికారులకు సమస్యల పరిష్కారం కోసం నివేదికలు అందజేయకుండా ఏం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల భావితరాల భవిష్యత్‌ను తీర్చిదిద్దే వసతి గృహాన్ని చక్కదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

రైస్ మిల్లర్లు, ఎఫ్‌సీఐ, సివిల్ సప్లయ్ అధికారులతో సిఎంఆర్ సేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మిల్లర్లకు కేటాయించిన సిఎంఆర్ డెలివరీ చేసేందుకు సరిపడా గోదాంలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని మిల్లర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వర్షాలు, హమలిల కొరత, రైల్వే వేగన్స్ సకాలంలో రాకపోవడంతో సిఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందించలేకపోతున్నామని తెలిపారు. 2022 రబీ, 2023 ఖరీఫ్ సీజన్ల సిఎంఆర్ సేకరణకు 4లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ కావాల్సి ఉందని, ముందుగా 77 వేల మెట్రిక్ టన్నుల నిల్వలకు సరిపోను స్థలాన్ని , మిగిలిన బియ్యం నిల్వలకు త్వరలో గోదాములు కేటాయిస్తామని ఎఫ్‌సిఐ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎంఆర్ డెలివరీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. బియ్యం నిల్వలకు సరిపోను గోదాములను కేటాయించవలసిన భాద్యత ఎఫ్‌సీఐపై ఉన్నందున తగిన ఏర్పాటు సకాలంలో చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాన్ని మిల్లర్లు చేరుకోవడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లులకు కేటాయించిన ధాన్యం నిలువలను పరిశీలించాలని సివిల్ సప్లయ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ ఏరియా మేనేజర్ వరుణ్‌సూద్, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకట్ రెడ్డి హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్‌రెడ్డి,?డ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య, డిఎం సివిల్ సప్లై రాంపతి, పుల్లయ్య, రైస్ మిల్లర్ యజమానులు, ఎఫ్ సి ఐ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గీత కార్మికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం : పల్లె రవికుమార్

సంస్థాన్‌నారాయణపురం, జూలై 21 ప్రభాతవార్త

గీత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. పుట్టపాక గ్రామానికి చెందిన కర్నాటి యాదయ్య ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి గాయపడిన యాదయ్యకు కార్పోరేషన్ ద్వారా మంజూరు అయిన రూ.15 వేల చెక్కును వారి కుటుంబాన్ని పరమార్శించి అందజేశారు. గీత కార్మికులకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన కార్మికులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు వీరమల్ల వెంకటేశంగౌడ్, సర్పంచులు సుర్వి యాదయ్య, సామల భాస్కర్, దొంతగోని అమరేందర్, కర్నాటి కిరణ్, దొంతగోని శంకరయ్య, గజం హనుమంతు, గజం శ్రావణ్, పిట్ట పెంటయ్య, పంకర్ల వికాస్ తదితరులున్నారు.

# సమగ్ర ఓటర్ జాబితా కొరకు కృషి చేయాలి

నాగారం 21 ప్రభాతవార్త

సమగ్ర ఓటర్ జాబితా కొరకు కృషి చేయాలని సూర్యాపేట ఆర్‌డిఓ రాజేంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనపై బూత్‌స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమ నిర్వహించి మాట్లాడారు. బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి ఓటరు జాబితాను సవరించాలన్నారు. 1 అక్టోబర్ 2023 నాటికి 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సవరించాలని మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించాలని పేర్కొన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎలక్షన్ డిటి శ్రీకాంత్, నాగారం డిటి షాహిన్ బేగం, బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి యంత్రాంగం చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

**నివేదిక ఆధారంగా..**

ప్రభుత్వ బడుల బలోపేతం కోసం కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ 'నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అడ్మినిస్ట్రేషన్' ద్వారా పాఠశాల ప్రమాణాలు, మూల్యాంకనానికి శ్రీకారం చుట్టింది. ఈప్రక్రియ ద్వారా స్వీయ మూల్యాంకనాన్ని ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలో పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం ఆయా పాఠశాలల్లో ఆటస్థలం, క్రీడాపరికరాలు, తాగునీరు, వంట గదులు, మరుగుదొడ్లు, కంప్యూటర్లు, తరగతి గదులు ఉన్నీ ఉన్నాయో సమగ్ర వివరాలు సేకరిస్తున్నారు. జిల్లాశాఖ ఆధ్వర్యంలో నివేదిక రూపొందించి వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అనంతరం బడుల్లో అభివృద్ధికి కావాల్సిన ప్రతి అంశాన్ని శాలసిద్ధి కార్యక్రమం కింద క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.

**వివిధ అంశాల్లో పరిశీలన...**

శాలసిద్ధి కార్యక్రమంలో భాగంగా ఏడు ప్రధాన అంశాల ఆధారంగా పాఠశాలల్లో పరిశీలన చేయనున్నారు. పాఠశాలలకు అవసరమైన వనరులు, అవసరాలు-వినియోగం, బోధన-అభ్యసన మదింపు, విద్యార్థుల ప్రగతి, సాధన, అభివృద్ధి నిర్వహణ పాఠశాల నాయకత్వం-నిర్వహణ, మ్మిళిత విద్య, ఆరోగ్యం, భద్రత, సామాజిక భాగస్వామ్యానిన ప్రధాన అంశాలుగా విభజించి పరిశీలించనున్నారు.

**తొలుత రాష్ట్రస్థాయి శిక్షణ..**

శాలసిద్ధి కార్యక్రమంలో వివరాల నమోదు, ఇతర అంశాలపై రాష్ట్రస్థాయిలో ఈనెల 26, 27తేదీల్లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. వారు జిల్లాలో సహచరులకు అవగాహన కల్పిస్తారు.

# స్వామివారి సన్నిధిలో త్వరలో వైద్య కళాశాల శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి..)

డిఎంఈ రమేష్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నిర్మించిందని, దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనం చేసుకునేందుకు వస్తున్నారన్నారు. భక్తుల రద్దీని, భవిష్యత్ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యాదాద్రి సమీపంలో అత్యాధునిక అంగులతో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు చెప్పారు. యాదాద్రి స్థల ప్రాశస్త్యం చాటి చెప్పేలా వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని సీఎం భావిస్తున్నట్లు చెప్పారు. అత్యవసర సేవలు సహా, 35 పైగా స్పెషాలిటీ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో వైద్య విద్యలో ఉమ్మడి జిల్లా మరో మైలురాయిని చేరుకున్నదని, కొత్త జిల్లాల వారీగా జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ కల నెరవేరబోతున్నదన్నారు. ఇప్పటికే నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోగా, తాజాగా యాదాద్రిభువనగిరి జిల్లాకు సైతం వైద్య కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.

# ఎన్నికల నిర్వాహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :



సాధారణ ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల నిర్వాహణకు నియమించిన రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు ఎన్నికల నిబంధనలు, నిర్వహించాల్సిన పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నల్లగొండలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్తా, జె.శ్రీనివాస్, అదనపు ఎస్‌పికెఆర్‌కె ప్రసాద్ రావులతో కలిసి శుక్రవారం ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వాహణలో మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ నిర్వాహణ, మెటీరియల్ మేనేజ్‌మెంట్, రవాణా నిర్వాహణ, కంపూటరైజేషన్, సైబర్ సెక్యూరిటి, ఐటి, స్వీప్, శాంతి భద్రతలు, ఈవియంల నిర్వాహణ, ఎంసిసి ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యూనికేషన్ ప్లాన్, ఫిర్యాదుల నిర్వాహణ, పోలింగ్ సిబ్బంది సంక్షేమం, పోలింగ్ కేంద్రాలలో వసతులు తదితర పనులకు వివిధ శాఖల అధికారులను, వారికి సహాయ అధికారులు నియమించనట్లు తెలిపారు. ఎన్నికల పనులకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం అధికారులు సమన్వయంతో తమ బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్

నడిగూడెం, జూలై 21 (ప్రభాతవార్త)

24 గంటల కరెంట్ రద్దు చేసి మూడు గంటల కరెంట్ మాత్రమే ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ దుష్ట విధానాలకు, రైతు వ్యతిరేక చర్యలకు నిదర్శనమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జరిగిన రైతు యుద్ధవేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ రైతులు ఎన్నో బాధలను పడ్డారన్నారు. కరువులు, కన్నీళ్లు, అప్పులు, ఆత్మహత్యలతో అన్నదాతలు అరిగోస పడ్డారన్నారు. కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, ఎండిన పంటలు, సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు నిత్యం రైతులు ఎన్నో అవస్థలు పడ్డారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారం చేపట్టిన తరువాత రైతులకు పూర్తి స్థాయిలో కరెంట్‌ను సరఫరా చేశారని దీంతో రైతులు రెండు పంటలు పండించుకుని అధిక పంట దిగుబడి సాధించి సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ధాన్యం దిగుబడి పెరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందున ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ కాసాని వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు పల్లా నర్సిరెడ్డి, పాలడుగు ప్రసాద్, బడేటి చంద్రయ్య, గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్, సింగిల్‌విండో చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతానికి గురై రైలు రైతు మృతి

చౌటుప్పల్, జూలై 21 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగారెడ్డిగూడెంలో శుక్రవారం విద్యుదా గాతానికి గురై కౌలు రైతు యాట ముత్యాలు(58) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన సంఘ టన వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని మందోళ్లగూడెంకు చెందిన మృతుడు లింగారెడ్డి గూడెంలోని కందాల సుబ్బారెడ్డికి చెందిన వ్యవసాయ పొలంను కౌలుకు తీసుకుని పంట సాగు చేస్తున్నాడు. శుక్రవారం వరంపై ఉన్న పచ్చగడ్డ కోస్తున్న క్రమంలో బోరు మోటార్ సర్వీసు వైరు ప్రమాదవశాత్తు కొడవలికి తగిలి విద్యుదాగాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిహెచ్‌సికి తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ దేవేందర్ తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలి

అనంతగిరి, జూలై 21 (ప్రభాతవార్త)



వాతావరణంలో మార్పుల వల్లన నీరు, ఆహార సంబంధిత, కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న ం దున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ నీళ్ల విరేచ నాలు అయ్యే వారు ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి ఓఆర్ఎస్‌ను ఉపయోగించాలన్నారు. తమ పరిసరాల్లో నీరు నిల వ ఉండకుండా ప్రజలు చూసుకోవాలన్నారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండే ప్రదేశాలు ఉంటే కిరోసిన్, మడ్ ఆయిల్ కానీ ఉపయోగించడం వలన దోమలు పెరగకుండా చూసుకోవచ్చన్నారు. అవసరమైన చోట్ల గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలన్నారు. మానసిక ఒత్తిడికి గురైన వారు 14416 ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. నీటిని కాచి చల్లార్చి వడగట్టిన నీటిని తీసుకోవడం అత్యుత్తమ మార్గ మనా న్నారు. అత్యవసర సమ యాల్లో 040 24651119, 9908595187కు ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, శైలజ, రమ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు-సిఐ

నార్కట్‌పల్లి, జూలై 21 (ప్రభాతవార్త)



ఎక్కడైనా అసాంఘీక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నార్కట్‌పల్లి సిఐ టి.మహేశ్ రైడీషీటర్లను హెచ్చరించారు. శుక్రవారం చిట్యాల సర్కిల్ ఆఫీసులో నార్కట్‌పల్లికి చెందిన 15 మంది రైడీషీటర్లకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించి వారికి హితవు చెప్పారు. ముఖ్యంగా వారందరూ ఎలా ంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా, ఎక్కడైనా నేరాలతో సంబంధాలు ఉన్నా, పైరవీలు, పంచాయితీలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా సరైన కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని హెచ్చరించారు.

# పంట పొలాలను సందర్శించిన ఎడిఎ

సంస్థాన్‌నారాయణపురం, జూలై 21 (ప్రభాతవార్త)



సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని పంట పొలాలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, భువనగిరి ఎడిఎ భూక్యా దేవిసింగ్ శుక్రవారం సందర్శించి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఎఇఓలతో సమీక్ష నిర్వహించి రైతు బీమా కోసం దరఖాస్తుల సేకరణ, ఆన్‌లైన్లఓ ఎంట్రీ ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. సత్వరం ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రంలో ఎంఎఓ ఉమారాణి, ఎఇఓలు కె.రవితేజ, కీర్తన, అరుణ రైతుల తదితరులున్నారు.

# అంకిరెడ్డిగూడెంలో దివీస్ నిధులతో మహిళా మండలి భవన నిర్మాణం

చౌటుప్పల్, జూలై 21 (ప్రభాతవార్త)



గ్రామాల అభివృద్ధికి దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని సర్పంచు ముద్దం సుమిత్ర, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్యలు అన్నారు. దివీస్ యాజమాన్యం అంకిరెడి గూడెం గ్రామాభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధులు రూ. 21.69 లక్షలతో చేపట్టిన మహిళా మండలి భవన నిర్మాణ పనులను దివీస్ జిఎం పెండ్యాల సుధాకర్‌తో కలిసి వారు శుక్రవారం ప్రారంభించారు. నిధులు మంజూరు చేసిన దివీస్ యాజమాన్యంకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు రావిరాల నర్సయ్య, ఎస్ఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, బి.గోపి, సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# పంచాయతీ కార్మికులకు ఎమ్మార్పీఎస్ సంఘీభావం

చౌటుప్పల్, జూలై 21 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మండలంలో గత 16 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బోయ లింగస్వామి ఆరోపించారు. కార్మికులు చేపట్టిన దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపి సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎర్ర శంకరయ్య, బొడ్డు శ్రావణ్‌కుమార్, బోదుల గణేష్, వెల్మర్తి నరసింహ, గుద్దేటి పాపయ్య, ఎర్ర రాజు, దానయ్య, చింతల శివాజీ, వేణు, శంకర్, నవ్య, ప్రమీల, మారెమ్మ, సంతోష, అండాలు తదితరులున్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్

కనగల్, జూలై 21 (ప్రభాతవార్త)



మండలంలోని బుడమర్లపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బంది తో కలిసి జంగమయ్యపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

# లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినియల్‌కు 10 అవార్డులు

నకిరేకల్, జూలై 21 (ప్రభాతవార్త) :




నల్లగొండలో నిర్వహించిన ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్ ఇన్స్పైర్ అవార్డు కార్యాక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినియల్‌కు 10 అవార్డులు అందుకున్నట్లు ఆ క్లబ్ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సేవా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించి జిల్లా స్థాయిలో అవార్డులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ రాష్ట్ర మల్టిపుల్ చైర్మన్ తీగల మోహన్‌రావు చేతుల మీదుగా క్లబ్ ప్రతినిధి మారిడి చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తమ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. రూరల్ విభాగంలో జిల్లా ఉత్తమ క్లబ్ అవార్డు, మెంబర్షిప్ గ్రోత్‌లో బెస్ట్ అవార్డుతో పాటు ప్రశంస పత్రాలను అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ శివ ప్రసాద్, ఫస్ట్ పాస్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, సెకెండ్ వైస్ గవర్నర్ నంబూరి మధు, మాజీ గవర్నర్ జగిని భీమయ్య, డాక్టర్ మోహన్‌రెడ్డి, అమృతపల్లి కోటేశ్వరరావు, బండ సాగర్‌రెడ్డి, దుబ్బాక వెంకట్‌రెడ్డి, శివ శంకర్, సిసింద్రి, దాచేపల్లి ప్రకాశ్, శంభు లింగారెడ్డి, ఆర్‌సి రవీందర్, వంటెపాక సోమేష్, కందాళ వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# అనంతగిరిని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేద్దాం



అనంతగిరి, జూలై 21 ప్రభాతవార్త

అనంతగిరి మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేద్దామని ఎంపిపి మందూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాలకు సురక్షిత తాగు నీటిని అందిం చడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామానికి మిషన భగీరథ నీరు అందేలా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వ యంతో పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రారంభించిన పల్లె ప్రగతి కార్యక్రమాలతో గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధి చెందుతు న్నాయని ఆయన అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత క్రమ క్రమంగా ప్రగతి పథంలో పయని స్తున్నాయని అన్నారు. గ్రామాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో అధి కారులు పర్యటించి సమస్యలు గుర్తించి వాటిని పరిష్క రించాలన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధారావత్ రామా, ఎంపిడివో విజయ, ఎంపీవో జగదీష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధి కారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో బిఆర్ఎస్ దేశంలోనే నెంబర్‌వన్

కోదాడ రూరల్, జూలై 21 ప్రభాతవార్త

దేశంలో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెంబర్‌వన్‌గా నిలిచిందని కూచిపూడి ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు, కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడి తండా గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బాదావత్ బాబూరావు ఆధ్వర్యంలో వార్డు ఇంచార్జిల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో స ంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెరిగిందన్నారు. కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ విశేష కృషితో సర్వతోముఖాభివృద్ధి చెందిందని, అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో దూసుకుపోతే బంగారు కోదాడ కొరకు బాటలు వేస్తున్నాడన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించి ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సైదా, ఉప సర్పంచ్ పున్నిబాయ్, లక్యా, సుఖ్యా, సాగర్, సైదా, బాబు, రామ చంద్రు, వీరయ్య, సక్రు, నాగరాజు, వార్డు ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సౌకర్యాలు లేక ఇబ్బందులు

నడిగూడెం, జూలై 21 ప్రభాతవార్త



మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి లబ్ధిదారులకు కేటాయించగా సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం ఆగస్టులో 40 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేసి పట్టాలు ఇచ్చారు. నేటికీ విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. మురుగు కాలువల నిర్మాణం చేపట్టలేదు. దీంతో లబ్ధిదారులు నానా అవస్థలు పడుతున్నారు. కొందరు స్వంత ఖర్చులతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసు కున్నారు. మురుగు నీరు సరఫరాకు కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తుందని దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బందారు శోభారాణి అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించి లబ్ధిదారుల ఇబ్బందులు తొలగించాలని వారు కోరారు.

# మణిపూర్ ఘటనపై డివైఎఫ్ఐ నిరసన

నడిగూడెం, జూలై 21 ప్రభాతవార్త




మణిపూర్ రాష్ట్ర ఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్య ంలో నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో రెండు మాసాలుగా హింస చెలరేగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయినా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. గిరిజన మహిళల పట్ల అనాగరికంగా ప్రవర్తించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోకపోవడం, దోషులను కఠినంగా శిక్షించకపోవడం అన్యాయమన్నారు. మణిపూర్ సంఘటనలపై దేశమంతా స్పందించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జమ్మి ఎల్లయ్య, కాసాని రాంబాబు, కొర్లట్ల బ్రహ్మయ్య, వినోద్, సిద్దు, సైదులు, లింగయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిర్డి సాయి మందిరానికి విరాళం

నడిగూడెం, జూలై 21 ప్రభాతవార్త



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ మేరకు నడిగూడెం గ్రామానికి చెందిన రణబోతు శ్రీనివాస్‌రెడ్డి - లలిత దంపతులు 50 కట్టల సిమెంట్‌ను విరాళంగా అంద జేసినట్లు సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. భోజనశాల నిర్మాణ పనులు కొనసాగుతు న్నందున దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

# ఎన్‌కెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

మునగాల, జూలై 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన పులిగుజ్జు పిచ్చయ్య ఇటీవల కాలంలో మృతి చెందడంతో ఎన్‌కెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం బాధిత కుటుంబానికి 100 కిలోల బియ్యాన్ని అందజేశారు. వారి కుటుంబానికి తోడుగా బాసటగా ట్రస్టు ఎల్లప్పుడూ ఆదుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# పంచాయితీ కార్మికుల సమ్మెకు ఎమ్మార్పీఎస్ సంఘీభావం

కోదాడ టౌన్, జూలై 21 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 16వ రోజుకు చేరింది. శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఈఎఫ్ సంఘ నాయకులు గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పంచాయితీ కార్మికుల సమ్మె విషయాన్ని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లి సీఎం కెసిఆర్‌పై ఒత్తిడి పెంచి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, జంగపల్లి సాయికుమార్, ముత్తయ్య, లింగయ్య, కొండలు, కరీం, రామారావు, సైదులు, బాబు, ఉష, రామకృష్ణ, నరేష్, శ్రీను, చందు, జాఫర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి

కోదాడ రూరల్, జూలై 21 ప్రభాతవార్త

రాబోయే శాసనసభ ఎన్నికల్లో సిబ్బంది పారదర్శకంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో సూర్య నారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎఆర్ఎఆర్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఎన్నికల సంఘం నియమావళి మేరకు పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించి అవకతవకలకు పాల్పడిన సదరు సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నడిగూడెం, జూలై 21 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 16వ రోజుకు చేరింది. శుక్రవారం నడిగూడెం వచ్చిన కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేసేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన కోరికలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ వారికి హామీ ఇచ్చారు. వారి డిమాండ్లను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గ్రామపంచాయితీ కార్మికులు చిమట నాగరాజు, సుభాని, శ్రీకాంత్, వెంకన్న, గురవయ్య, నాగభూషణం, లచ్చయ్య, వెంకట్రాములు, మధుసూదన్, సక్కుబాయమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్, నాయకులు సీతయ్య, దేవరంగుల వీరన్న తదితరులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

## స్వామివారి సన్నిధిలో త్వరలో వైద్య కళాశాల శంకుస్థాపన

భువనగిరి/యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



సీఎం కేసీఆర్ యాదాద్రి భువనగిరి జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేసిన నేపథ్యంలో మెడికల్ కాలేజీ, అనుబంధ ఆసుపత్రి ఏర్పాటు స్థల ఎంపికకై పై మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, టిఎస్ ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, హెల్త్ సెక్రెటరీ రిజ్వీ, ఇఎన్‌సి గణపతి రెడిన, వైటిడిఏ వైస్ చైర్మన్, సీఈఓ జి.కిషన్‌రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డిఎంఈ రమేష్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నిర్మించిందని, దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనం చేసుకునేందుకు వస్తున్నారన్నారు. భక్తుల రద్దీని, భవిష్యత్ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యాదాద్రి సమీపంలో అత్యాధునిక అంగులతో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు చెప్పారు. యాదాద్రి స్థల ప్రాశస్త్యం చాటి చెప్పేలా వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని సీఎం భావిస్తున్నట్లు చెప్పారు. అత్యవసర సేవలు సహా, 35 పైగా స్పెషాలిటీ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో వైద్య విద్యలో ఉమ్మడి జిల్లా మరో మైలురాయిని చేరుకున్నదని, కొత్త జిల్లాల వారీగా జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ కల నెరవేరబోతున్నదన్నారు. ఇప్పటికే నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోగా, తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లాకు సైతం వైద్య కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.

## కాపు సత్రంలో నిత్యాన్నదానానికి సహకరించాలి

మఠంపల్లి జూలై 21 ప్రభాతవార్త



మట్టపల్లి క్షేత్రం ఆవరణలో ఉన్న శ్రీకృష్ణ దేవరాయ మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర నిర్మాణానికి దాతలు సహకరించాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు, రాష్ట్ర కార్యదర్శి కోలా నాగేశ్వర రావు కోరారు. శుక్రవారం మట్టపల్లిలోని అన్నదానసత్రంలో అన్నదాన సత్ర కమిటీ అధ్యక్షులు తోట వెంకయ్య నాయుడు అధ్యక్షతన ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్ర నిర్మాణానికిప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పిలుపు నిచ్చారు. అన్నదాన స త్రంలో అదనపు గదుల నిర్మాణం, మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని, కాపు సత్రంలో నిత్య అన్న దానం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కో కన్వీనర్ ఆకుల నాగేశ్వరరావు, బజ్జూరు నారాయణ స్వామి, మాధవి, పాడి కాశయ్య, తుమ్మల నారాయణ, శాసనాల నాగ సైదులు, జగన్‌మోహన్‌రావు, విజయమాధవి తిరుపతి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు కారకులను ఎన్‌కౌంట్ చేయాలి

డిండి, జూలై 21 ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో ముగ్గురు మహిళలను వివస్త్రాలను చేసి ఊరేగించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని గిరిజన శక్తి డిండి మండల అధ్యక్షులు ముడావత్ మల్లేష్ నాయక్ విమర్శించారు. ఈమేరకు శుక్రవారం ఆయన డిండిలో విలేకరులతో మాట్లాడుతూ ఇటువంటి సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఇలాంటి ఘటన పాల్పడే వారికి బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని, అదేవిధంగా అక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చూడాలని కోరారు.

# రైతులు ఆదాయాన్నిచ్చే పంటలను వేసే విధంగా ఉద్యాన శాఖ అధికారులు అవగాహన పరచాలి: జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

సూర్యాపేట, జనవరి 21,ప్రభాతవార్త:

శుక్రవారం సూర్యాపేట జిల్లాలోని మునగాల మండలంలో మాధవరం గ్రామానికి చెందిన రైతు వేమూరి సురేష్ నూతనంగా నాటిన ఆయిల్ ఫామ్ తోటను క్షేత్ర సందర్శన చేసి మాట్లాడుతూ హార్టికల్చర్ హబ్ గా సూర్యాపేట జిల్లాని మార్చాలని ఆ దిశగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయం ఇచ్చే పామాయిల్ తోటలు పెంచాలని రైతులకు అధికారులకు సూచించారు ఎందుకు కావలసిన పూర్తి సహాయ సహకారం జిల్లా పరిపాలన యంత్రాంగం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 2450 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ సంవత్సరానికి గాను 9800 ఎకరాలు పామాయిల్ సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. క్రొత్తగా వేస్తున్న



తోటల్లో ప్రతి మిర్చి కూరగాయలు అంతర పంటలుగా సాగు చేస్తున్నారని వీటి వల్ల కూడా రైతుకు కొంత ఆదాయం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం కేటాయించిన లక్ష్యానికి గాను కావలసిన సుమారు 6 లక్షల మొక్కలు మన జిల్లాలో రెండు నర్సరీలలో సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సంవత్సరానికి గాను 500 ఎకరాల్లో ఇప్పటికీ నాటు పెట్టడం జరిగిందని అలాగే 1785 ఎకరాల్లో 401 మంది రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలియజేశారు. మాదారం గ్రామంలో పామాయిల్ తోటలు, నర్సరీలు ఆయన పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. బిందు సేద్యం పైన రాయితీ, పామాయిల్ మొక్కలపైన రాయితీ ,మరియు నాలుగు సంవత్సరాల వరకు యాజమాన్యపు ఖర్చులకు ఇచ్చే రాయితీలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి శ్రీధర్ గౌడ్, ఉద్యాన శాఖ అధికారి శ్రీ కన్న జగన్, పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జె హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ డి సుధాకర్, వెంకటయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ఆధునిక పోలీసింగ్ నిర్వహణ

ప్రభాతవార్త, సూర్యాపేట

2023 అర్ధ వార్షికానికి సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ఆధునిక పోలీసింగ్ నిర్వ హిస్తున్నట్లు, అర్ధ వార్షిక కాలంలో పోలీస్ పనితీరు బేషుగ్గా ఉందన్నారు. పోలీస్ పని విభాగాల నిర్వహణలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందనా న్నరు. 2021-22 సంవత్సరాలలో పోలిస్తే ఈ అర్ధ వార్షికంలో హత్యలు, మోసాలు, ఆర్థికపరమైన నేరాలు, అక్రమ రవాణా, బాలలపై వేధింపులు, కుల దూషణ కేసులు, రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టా యన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న 3500 కేసులు పరిష్క రించబడ్డాయన్నారు. వ్యవస్థీకృత నేరాలు, పూర్తిగా అదుపులో ఉన్నట్లు తీవ్ర నేరాల శాతం తగ్గిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సహకారంతో మరింత మెరుగ్గా పోలీస్ సేవలను అందిస్తామన్నారు. ఎన్నికల సమయం సమీప స్తున్నందున అధికారులు, సిబ్బంది విధులకు సన్నద్ధం కావాలన్నారు. కోర్టు విధులు, పనివిభాగాల నిర్వహణ, డయల్ 100 కాల్స్, ఫిర్యాదులు, పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ల నిర్వహణ, వాహనాల తనిఖీ, సీసీ కెమెరాల ఏర్పాట్లు, రహదారుల భద్రత తదితర అంశాలపై సమీక్ష చేశారు. రానున్న ఎన్నికల సందర్భంగా నేరాలకు పాల్పడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని, డబ్బు,



మద్యం, గంజాయి రవాణాతో పాటు అక్రమ మద్యంపై అధికారులు దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న కోదాడ డిఎస్పీ వెంకటేశ్వర రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నాగ భూషణం, వెంకటేశ్వరరెడ్డి, రవి, శ్రీనివాస్, సిఐలు అశోక్, రాజశేఖర్, శివశంకర్, రామలింగారెడ్డి, మురారి, రాము, రామకృష్ణారెడ్డి, రాఘవులు, రాజేష్, నాగార్జున, ఆర్ఐలు శ్రీనివాస్, శ్రీనివాసరావు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు రూ. 30 కోట్లు విడుదల

## పట్టణ ప్రగతిపై మంత్రి జగదీష్‌రెడ్డి మార్కు

ప్రభాతవార్త, సూర్యాపేట

సూర్యాపేట పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు గాను రూ. 30 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. టియుఎఫ్ఐడిసి పథకం కింద రూ. 30 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా నిధులు మంజూరయ్యాయి. పట్టణ ప్రగతిపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి మార్కు స్పష్టంగా కనిపిస్తుంది. పురపాలక సంఘానికి నిధుల వరద పారుతుంది. ఇప్పటి వరకు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో రూ. 1390 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. తాజాగా మౌలిక సదుపాయాల కల్పనకై మరో రూ. 30 కోట్లు మంత్రి జగదీష్‌రెడ్డి మంజూరు చేయించి తనదైన మార్కు వేసుకున్నారు. ఈ నిధులతో పట్టణంలోని అంతర్గత రహదారులు, మారుమూల ప్రాంతాల్లో మురుగు కాలువల నిర్మాణం, కల్వర్టులు, బ్రిడ్జిల నిర్మాణం, పార్కుల ఏర్పాటుకు ఖర్చు చేయనున్నారు. మంత్రి సహకారంతో సూర్యాపేట మున్సిపాలిటీ సుందరీకరణ జరుగుతుందని, పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించిన ఘనత మంత్రి జగదీష్‌రెడ్డిదేనని మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ పేర్కొన్నారు. రూ. 30 కోట్లు మంజూరు చేయించిన పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎ.వెంకట రెడ్డిని కలిసిన తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారులు

సూర్యాపేట, జనవరి 21,ప్రభాతవార్త:

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), సూర్యాపేట ఎ. వెంకట రెడ్డి గారిని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, సూర్యపేట జిల్లా శాఖ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి, స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ ఎ.వెంకట రెడ్డి మాట్లాడుతూ తనను సన్మానించిన ఉద్యోగులందరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా ఉంటానని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా వద్దకు రావచ్చు నని, వాటిని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో తెలం గాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు ఎస్కే.జానీమియా, దున్న శ్యామ్, జిల్లా నాయకులు ఎన్.ఆకాశ్ వర్మ, పి.అనంతరావు, సి. హెచ్. అశోక్, బాలాజీ నాయక్, కె.రమేష్, ఎ. కిషన్, ఎ. సతీష్, వి. రామారావు, హుస్సైన్, లోక్య, కోటేశ్వర రావు, క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా రాజకీయ చైతన్య సదస్సును విజయవంతంచేయండి

చింతపల్లి,21జూలై,(ప్రభాతవార్త):



మహిళా రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ చింతపల్లి అధ్యక్షుడు మొగులయ్య అన్నారు.ఈ నెల 30వ తేదీన దేవరకొండలో మహిళా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించే మహిళల రాజకీయ చైతన్య సదస్సుగోడ పత్రికను చింతపల్లి మండల కేంద్రంలో మొగులయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ మహిళా కన్వీనర్, సహాని,కొండ లలితలు హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో బిఎస్పీ సీనియర్ నాయకులు రాజారావు, బివిఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ భరత్, సైదులు,ఎస్ఎస్పీ నియోజకవర్గ నాయకులు మధు, చింతపల్లి మండల కార్యకర్తలు వెంకటేష్,శ్రీకాంత్, గ్రామశాఖ అధ్యక్షుడు మధు, అంబేద్కర్,మధు, శ్రీశైలం, మల్లేష్,బన్నీ, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి

...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,21జూలై,(ప్రభాతవార్త):



దళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి అని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరేడుగొమ్ము మండలానికి చెందిన ఆరుమందికి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన రూ. 3లక్షల విలువగల చెక్కులను లబ్దిదారులకు అందజేసి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచులఫోరం అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, పిఎసిఎస్ చైర్మన్ ముక్కామల బాలయ్య, ముత్యాలమ్మ రాములు, పల్స వెంకటయ్య, వద్యా బాలు, ఎంపిడివో హూన్నీ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం

దేవరకొండ,21జూలై,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని మైనంపల్లి గ్రామ కొర్రతండాకు చెందిన కొర్ర రాంసింగ్ నాయక్ ఇటీవల యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం దేవరకొండ పట్టణంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా టి కాంగ్రెస్ పార్టీ పెద్దలకు,యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, జిల్లా నాయకులకు, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులకు రాంసింగ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిఐగా రాఘవేంధర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

కొండమల్లేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త



కొండమల్లేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రాఘవేందర్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లోని సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. రాఘవేందర్‌రెడ్డి హైదరాబాద్ లోని ఐజి కార్యాలయం నుంచి కొండ మల్లేపల్లికు బదిలీ వచ్చారు. ఇక్కడ పనిచేసిన సిఐ శ్రీనివాస్ డిఎస్‌పిగా ప్రమోషన్‌పై బదిలీపై వెళ్లారు. నూతన సిఐ రాఘవేంధర్ రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఫ్రెండ్లీ పోలీస్ సేవల/ అందిస్తానని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.

## ఉచిత లైసెన్సు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, జూలై 21 (ప్రభాతవార్త



బీబీనగర్ మండల వ్యాప్తంగా 18 ఏళ్ల వయస్సు పూర్తి అయిన యువతీ, యువకులకు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సొంత ఖర్చులతో డ్రైవింగ్ లైసెన్సు ఇచ్చింపడానికి ముందుకు వచ్చారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని గ్రామాల వారిగా అర్హులైన యువతీ, యువకుల వివరాలను సేకరించి వారి నుంచి ఆధార్ కార్డు, ఎస్సెస్సీ సర్టిఫికేట్, రెండు పాస్ పోస్టులు తీసుకోవాలన్నారు. అనంతరం లైసెన్సు ఆఫీస్ నుంచి స్లాట్ బుక్ చేసి స్లాట్ తేదీని వారికి తెలియపర్చడంతో లైసెన్సు ప్రక్రియ మొదలౌతుందని తెలిపారు. ప్రతి గ్రామశాఖ సత్వరం ఈ ప్రక్రియను పూర్తి చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా యువకులకు తెలియపర్చాలని ఆయన కోరారు.

## ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న మ ఉరుగునీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతి

బీబీనగర్, జూలై 21 (ప్రభాతవార్త



బీబీనగర్ గ్రామ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు ఇంటి పరిసరాల్లో నీరు చేరుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆరోపిస్తూ శుక్రవారం కాలనీ వాసులు తహశీల్దార్, ఎంపిడిఓకు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. ఈ కార క్రమంలో పిట్టల శ్రీనివాస్, పంజాల జంగయ్యగౌడ్, మీసాల మధు, పొట్ట వెంకటేశం, పొట్ట సత్యనారాయణ, వల్లపు నర్సింహ తదితరులున్నారు.

## రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్‌ను కలిసిన సంజయ్‌బాబు

చౌటుప్పల్, జూలై 21 (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ కమీషనర్ బూక్యా లచ్చిరామ్‌ను జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పాశం సంజయ్‌బాబు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ బోయిని జాన్సీ, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్, పాశం రవితేజ తదితరులున్నారు.




## పనులను సకాలంలో పూర్తి చేయాలి


చిట్యాల, జూలై 21 (ప్రభాతవార్త



మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సూచించారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 8వ వార్డులో జరుగుతున్న ఓపెన్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత విషయానికి రాజీ పడవద్దని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయకులు రుద్రారపు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి

చిట్యాల రూరల్, జూలై 21 (ప్రభాతవార్త



రైతులకు ప్రభుత్వం ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో రైతు సంఘం గ్రామశాఖ సమావేశాన్ని లడే శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు లడే రాములు, నంద్యాల శ్రీనివాస్, భాస్కర్, దొడ్డి మీనయ్య, పెరుమాళ్ల మారయ్య, జోగు నాగరాజు, మురాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 16వ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల దీక్షలు

కట్టంగూర్, జూలై 21 (ప్రభాతవార్త



తమ సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 16వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట దీక్షలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కత్తుల రామలింగయ్య,మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య, కాసర్ల స్వప్నారెడ్డి, కాపుగంటి శ్రీను, కానుగు వెంకన్న,తాటి కొండయ్య,నర్సింగ్ శ్రీను, చిలుముల రవి,పాలడుగు బాలు,బెల్లి లింగయ్య,దోరేపల్లి బిక్షమమ్మ, సబిత, ఏకుల యాదమ్మ, కత్తుల శ్రీను, మచ్చ ఎల్లమ్మ, సలోని, జంజిరాల వెంకన్న,వేముల అంజయ్య.పురుషోత్తం. పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ విద్యను పరిరక్షించాలి

*చిట్యాల, జూలై 21 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, సంక్షేమ హాస్టళ్లను, ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ పిల్లలను చదివించుకోవడానికి ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్లను ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులను కేటాయించకుండా ప్రైవేట్ విద్యా వ్యవస్థను ప్రోత్సహించడంతో పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 26 వరకు ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర శుక్రవారం చిట్యాల మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సైకిల్ యాత్రకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కావాల్సిన మౌళిక వసతులను కల్పించడానికి తగిన బడ్జెట్‌ను కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీఎంబర్స్‌మెంట్ అందించాలని కోరారు.




చిట్యాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, నకిరేకల్ డివిజన్ అధ్యక్షుడు ఆమనగంటి గోపి, సైకిల్ యాత్ర బృందం, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు జిట్ట దినేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు పంది నరేష్, ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, డివైఎఫ్ఐ మండల నాయకులు గోలి సాయికిరణ్, కూరాకుల బాలు ఉన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది

*నార్కట్‌పల్లి, జూలై 21 ప్రభాతవార్త*

జిల్లాలో ప్రభుత్వ విద్యారంగ పరిస్థితి అగమ్య గోచంగా ఉందని నార్కట్‌పల్లి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు విమర్శించారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటి చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర రెండవ రోజు నార్కట్‌పల్లికి చేరుకున్న సందర్భంగా వారికి సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి మాట్లాడారు. ప్రచార ఆర్భాటంగా ప్రారంభించిన గురుకులాలో సంక్షేమ హాస్టళ్ళను అద్దె భవనాలలో నడుపుతున్నారని, వెంటనే సొంత భవనాలు నిర్మించాలని, భావితరాలకు ఉపయోగపడే విద్యార్థులను మాత్రం పట్టించుకోవడంలేదు అధికారులు హాస్టల్లు సంరదర్శించి సమస్యలు తెలుసుకునే పరిస్థితి కరువైందని వారు ఆరోపించారు. మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు వెంటనే




పెంచాలని, విద్యార్థులకు రావలసిన 5177 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ మరియు ఫీజు రియంబర్స్‌మెంటులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజీ టు పిజి ఉచిత విద్య అని ప్రకటటించి సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయలేదని, మన ఊరు మన బడి కార్యక్రమం మొదటి విడత పనులే ఇంకా నత్తనడక నడుస్న్నాయని, రెండో విడత ఊసేలేదని, విద్యాహక్కుల చట్టం పకడ్బందీగా అమలు చేసి ఫీజు నియంత్రణ చట్టం తేవాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, మండలంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్, ఆమనగంటి గోపీనాథ్, లక్ష్మణ్, సైదా రమేశ్, రవీందర్, జగన్, వీరన్న, తరుణ్, సంపత్, రాహుల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

*చిట్యాల రూరల్, జూలై 21 ప్రభాతవార్త*

బాటసింగారంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించడానికి వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావులతో పాటు బిజెపి నేతలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ ఓబీసీ మోర్చా నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె రవికాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపాలు, అక్రమాలు బయటపడతాయనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం పోలీసులచే బిజెపి నేతలను



అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారన్నారు. త్వరలో బిఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేసే విధంగా తీసుకున్న ఈ చర్య బిఆర్ఎస్ పార్టీకి ఉన్న భయాన్ని స్పష్టంగా తెలియజేస్తుందని విమర్శించారు. వెంటనే రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందజేయాలని డిమాండ్ చేశారు.

# ఈవియం, వివిప్యాట్‌లపై అవగాహన కలిగి ఉండాలి

*నకిరేకల్, జూలై 21 ప్రభాతవార్త :*



సాధారణ ఎన్నికలు నేపథ్యంలో ఓటర్లు ఈవియం, వివిప్యాట్ ఉపయోగించు విధానంపై అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ తహశీల్దార్ జి.ప్రసాద్‌నాయక్ సూచించారు. నకిరేకల్‌లో ఈవియం, వివిప్యాట్‌లపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రదర్శన వాహనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి శ్రీనివాస్, డిటి యశ్వంత్, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఆర్ఐలు ప్రవీణ్, రామ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు దైద రవీందర్ పరామర్శ

*నకిరేకల్, జూలై 21 ప్రభాతవార్త :*

నకిరేకల్ పట్టణంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 16వ వార్డుకు చెందిన తాటి లక్ష్మినారాయణ మృతదేహాన్ని, నోముల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మాచర్ల రవి తండ్రి మాచర్ల వెంకులు మృతదేహాన్ని శుక్రవారం కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. మాచర్ల వెంకులు దహణ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేశారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, దేవుపల్లి వెంకన్న, యూసుఫ్, అబ్దుల్ మజీద్, దీకొంద ధనమ్మ, చెరుపల్లి సైదులు, శ్రీను, నగేష్, బాదిని సోమయ్య, రాజు, శివ, సైదులు, లింగారెడ్డి, కోమటిరెడ్డి విజయ్, భరత్, వెంకన్న, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.






# ఏటీఎం దొంగతనానికి ప్రయత్నం

*చిట్యాల, జూలై 21 ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపాలిటీలోని ఎస్‌బిఐ ఎటిఎంలో దొ ంగతనానికి గుర్తు తెలియని వ్యక్తులు ప్రయత్నించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్‌బిఐ ఎటిఎంను మిషన్ గ్యాస్ కట్టర్‌తో దొంగతనానికి గుర్తు తెలియని వ్యక్తులు విఫల యత్నం చేసినట్లు తెలిపారు. మిషన్ తెరుచుకోకపోవడంతో దుండగులు వెళ్లిపోయారు. ఎస్ఐబి మేనేజర్ డి. సత్తయ్య ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

# పరీక్షలు వాయిదా

*నార్కట్‌పల్లి, జూలై 21 ప్రభాతవార్త*

భారీ వర్షాల కారణంగా మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కాలేజీలలో శనివారం నిర్వహించే పరీక్షను వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డా॥మిర్యాల రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. పిజి, ఎంబిఎ, ఎంసీఎ, బిటెక్, ఐఎంబిఎ, ఐపిసి, లా, ఎంఈడి కోర్సులకు శనివారం జూలై 22న జరగాల్సిన పరీక్షను , అదే విధంగా జూలై 22, 24 తేదీలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను వాయిదా వేస్తున్న తెలిపారు. మిగతా పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వాయిదా పడిన పరీక్షల తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేశారు.

# కార్మికులను పర్మినెంట్ చేయాలి

*నార్కట్‌పల్లి, జూలై 21 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి వారందరికీ కనస వేతనం అందజేయడంతోపాటు కారోబార్‌లను బిల్ కలెక్టర్‌లను సహాయకార్యదర్శులుగా నియమించాలని బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ ఆదిమళ్ళ గోవర్ధన్ , నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరానికి వారు చేరుకుని కార్మికులకు బిఎస్పీ మద్దతును తెలిపారు. కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని, గత 15 రోజులుగా వారు విధుల్లోకి రాకపోవడంతో గ్రామాలలో పారిశుద్ధ్యం కుంటుపడిందని, జీతాలు చాలక వారు పడుతున్న ఇక్కట్లను తీర్చలేని ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని , బిఎస్పీ అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ ఉద్యోగులను నర్మినెంటు చేస్తామని, బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని కోరారు. కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను తీర్చేదాకా వారికి మద్దతుగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్, మండల కోశాధికారి పాలె మహేశ్, నియోజకవర్గ అధ్యక్షుడు మునుగోటి సత్తయ్య, జోగు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

*చిట్యాల, జూలై 21 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని సంతోష్‌నగర్ కాలనీలో జంగిలి యాదయ్య ఇంట్లో అక్రమంగా నిల్వ ఉన్న పది బస్తాల పిడిఎస్ బియ్య ంను పోలీసులు పట్టుకున్నారు. సమాచారం నిమిత్తం జంగిలి యాదయ్య ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం లభించిందని రేషన్ కార్డుదారుల నుండి కిలో రూ. 10కు చేసి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తెలిసింది. బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పత్తిపంటకు ప్రాణం పోసిన వర్షం

- వర్షాలతో రైతన్నలు హర్షం - ఊపందుకున్న వ్యవసాయ పనులు





**వేములపల్లి, జులై 21 ప్రభాతవార్త:** వానాకాలం సీజన్ ప్రారంభం నుంచి వరుణుడు ముఖం చాటేయడంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వ్యవసాయ రంగంపై తీవ్రమైన ప్రభావం చూపాయి. మూడు నాలుగు రోజుల నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగురోజులుగా కురుస్తున్న వర్షంతో పత్తిపంటకు ప్రాణం వచ్చింది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో రైతులు వరినాట్లు వేసేపనిలో నిమగ్నమయ్యారు. విద్యుత్ బోర్ల బావుల కింద సాగుచేస్తున్న రైతులకు వర్షం ఆపద సమయంలో ఆపన్నహస్తం అందించినట్లయ్యింది. పత్తిచేలల్లో కలుపు మొక్కలు తొలగింపు, వరినాట్లను వేసే రైతులు బిజీ అయ్యారు. కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు కొరత ఏర్పడింది. దీంతో రైతులు వ్యవసాయరంగంపై సాధించిన నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వినియోగించుకుంటున్నారు. వరినాట్లు వేసేందుకు యంత్రాలను వినియోగించి తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో వరినాట్లువేసి సమయంతోపాటు పెట్టుబడి తగ్గుతుంది. నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఎడమకాల్వకు నీటిని విడుదల చేయకపోవడంతో ఆయకట్టు కింది రైతులు వరినార్లు వేసి సాగునీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న మూసీ రాకపోకలకు అంతరాయం

- అప్రమత్తం చేసిన అధికారులు



**వలిగొండ, ప్రభాతవార్త :** గత మూడు రోజుల నుండి మూసీ నది పరిసర ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతంగా అధికం కావడంతో శుక్రవారం మూసీ నది పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తుంది. మండలంలోని సంగెం గ్రామశివారులో గల భీమలింగం కాలువ వద్ద ఉన్న సంగెం లొల్లెపల్లి బ్రిడ్జి మీదుగా నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రంగంలోని దిగిన రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ అధికారులు తహసిల్దార్ గణేష్‌నాయక్, ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తమ సిబ్బందితో భీమలింగం వద్దకు చేరుకుని బారికేడ్‌లు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేశారు. ప్రజలను అప్రమత్తం చేశారు. మండలంలోని మూసీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెల, పశువుల కాపరులు మూసీనది వైపు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

# వానాకాలం... అప్రమత్తతే రక్ష

- రైతులకు అవగాహన లేమి, సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రాణాలకు ముప్పు

**చిట్యాల రూరల్, జూలై 21 ప్రభాతవార్త :** క్షేత్ర స్థాయిలో విద్యుత్ పనులు ఏటా వర్షాకాలంలో అసంపూర్తిగా ఉండడం, రైతులు, ప్రజలకు అసంపూర్తిగా ఉండడం, రైతులు, ప్రజలకు విద్యుత్ వాడకంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడంతో విలువైన ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఫలితంగా బాదిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇప్పటి వరకు ఏడు విడతల్లో పల్లె, పట్టణ ప్రగతి కార ్యక్రమాలు సైతం పూర్తయ్యాయి. క్షేత్ర స్థాయిలో అక్కడక్కడా విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు పెండింగ్‌లో కనిపిస్తున్నాయి. ప్రజల అవగాహన లేమి, అధికారుల నిర్లక్ష్యం వెరసి రైతులు, ప్రజలు మూగ జీవుల ప్రాణాలను హరిస్తున్నాయి.

**ప్రమాదాలు మచ్చుకు కొన్ని....** ఇటీవల వేంబావి గ్రామానికి చెందిన నక్క లింగయ్య వ్యవసాయ పనులు చేస్తుండగా విద్యుత్ నియంత్రిక పక్కనే ఉన్న తీగలు తగిలి మృతి చెందాడు. గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన పైళ్ల శ్రీను వ్యవసాయ పొలంలోని విద్యుత్ స్తంభానికి ఉన్న తీగలు తగిలి విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాడు. వెలిమినేడుకు చెందిన యువకుడు నరేష్ గొర్రెలను మేపుతుండగా విద్యుత్ స్తంభానికి ఉన్న ఇనుప చువ్వలు తగిలి విద్యుద్ఘాతంతో ప్రాణాలు కోల్పోయాడు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సౌరవ్ మెహాతో పిల్లాయిపల్లి కాల్వ సర్వే పనులు చేస్తుండగా వెలిమినేడు శివారులో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఉరుమడ్లకు చెందిన రైతు బెలిజ మహాలింగం తన వ్యవసాయ బావి వద్ద బోరు మోటార్ స్విచ్ ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. నేరేడలో దుబ్బాక దామోదర్‌రెడ్డి వ్యవసాయ పొలంలో గేదెలను మేపుతుండగా విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి చెందింది. వేంబావిలో ఉన్న నర్సిరెడ్డికి చెందిన ఆవు నియంత్రిక వద్దకు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఎలికట్టెలో పంతంగి కృష్ణయ్య, ఉయ్యాల అంజయ్యలకు చెందిన వ్యవసాయ క్షేత్రం వద్ద విద్యుత్ తీగలు తెగిపడి రెండు గడ్డివాములు, రెండు పశువుల కొట్టాలు కాలిపోగా ఒక పాడి ఆవు మృతి చెందింది. చిన్నకాపర్తిలో వాటం కోటయ్య, బొమ్మగాని లచ్చయ్యలకు చెందిన పూరి గుడిసెలు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమయ్యాయి. పేరేపల్లిలో రైతు బూరుగు ముత్తయ్యకు చెందిన పాడిగేదె విద్యుద్ఘాతంతో ప్రమాదవశాత్తు మృతి చెందింది.

**అధికారులు చేయాల్సినవి...:** గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రికల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి. ప్రమాద సూచికల బోర్డులు సైతం ప్రదర్శించాలి. పొలాల్లో ఏర్పాటు చేసిన నియంత్రికల వద్ద ఆన్, ఆఫ్ స్విచ్‌లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. గ్రామాల వారీగా నియమించిన సిబ్బంది ఆయా నియంత్రికలపై పర్యవేక్షణ ఉండేలా చూడాలి. పొలాల వద్ద తక్కువ ఎత్తులో ఉండే విద్యుత్ తీగలను సరిచేయించి వాటికి స్తంభాలు ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో రైతులు విద్యుత్ వినియోగించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. ఒకే విద్యుత్ ఉప కేంద్రంపై అదనపు భారం పడకుండా కొత్తగా నిర్మించిన ఉప కేంద్రాలను వినియోగంలోకి తీసుకువస్తే ప్రయోజనకరంగా ఉంటుంది.

**రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు...:** మోటార్లు, స్టార్టర్ల వద్ద విద్యుత్ సమస్యలు ఏర్పడినప్పుడు రైతులే స్వయంగా వాటిని సరి చేయకుండా అనుభవం ఉన్న వ్యక్తులతో సరి చేయించుకోవాలి. ప్రతి నియంత్రిక వద్ద ఎర్తు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ స్తంభాల మధ్య తీగలు వేలాడుతున్నట్లయితే ఆ సమస్యను వెంటనే సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. నియంత్రికల వద్ద ఆన్, ఆఫ్ స్విచ్‌లు పనిచేయకపోతే వెంటనే ఆయా లైన్‌మెన్‌లకు తెలియజేసి సరి చేయించుకోవాలి. రాత్రిపూట పొలాల వద్దకు వెళ్లే రైతులు వేలాడే తీగల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మూగజీవాలను విద్యుత్ స్తంభాలకు కట్టరాదు. వ్యవసాయ బావులు, బోర్ల వద్ద నాణ్యమైన విద్యుత్ తీగలు వినియోగించాలి. స్టార్టర్లను ప్లాస్టిక్ బాక్సులో ఏర్పాటు చేసుకోవాలి. ఇన్సులేషన్ చెదిరిపోయిన తీగలను వాడరాదు. పొలం చుట్టూ విద్యుత్ కంచెను వేయరాదు.

## పీహెచ్‌సీను సర్వే చేసిన పీవైఎల్ బృందం



**భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రగతశీల యువజన సంఘం(పీవైఎల్) బృందం సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.యాదగిరిని కలిసి ఆరోగ్య కేంద్రంలో సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పీవైఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ.. కొంత మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు ఉన్నప్పటికీ వాటిని ఇంకా ఉన్నత స్థాయిలో మెరుగుపరచాలని, స్టాఫ్కు సంబంధించి ఇద్దరు ఏఎన్ఎంలు, ఒక ల్యాబ్ టెక్నీషియన్ అవసరమున్నదని, ప్రస్తుత వర్షాకాలంలో ముఖ్యంగా 4,5 రోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున, ముందు జాగ్రత్తగా కావాల్సినన్ని మందులు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని శివ సూచించడం జరిగింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల రైతులు, కూలీలు ఈ వ్యవసాయ సీజన్‌లో ఎక్కువగా పనులకు పోతున్న సమయని, ప్రాణాంతక విషపు పురుగులు, పాములు, తేలు లాంటివి సంచరించే అవకాశం ఉన్నందున స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరానికి అనుగుణంగా వైద్యం అందించేలా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ పోచంపల్లి పట్టణ అధ్యక్షులు కేసారం నర్సింహా, పి.సతీష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- సివిల్ జడ్జి మారుతీప్రసాద్

**మేళ్ళచెరువు జూలై 21 ప్రభాతవార్త:** మండలంలోని కందిబండ గ్రామంలో శుక్రవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో హుజూర్‌నగర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ న్యాయసేవా అధికారసంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత న్యాయసేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలందరికీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గృహహింస, వరకట్న వేధింపులు, మోటార్ వెహికల్‌యాక్ట్, రోడ్డు ప్రమాదాల నివారణ, భూ చట్టాలపై వివరించారు. ధరణి సమస్యలు, చిన్న పిల్లలు, వయోవృద్ధుల సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. చిన్న చిన్న క్రిమినల్ కేసులను, సివిల్ తగాదాలను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఈ సదస్సులో తహ సిల్దార్ కొల్లు దామోదర్‌రావు, సర్పంచ్ అబ్రహాం, న్యాయవాదులు కమతం నాగార్జున, కాలువ శ్రీనివాసరావు, రాఘవరావు, రామలక్ష్మారెడ్డి, శంకర్‌నాయక్, కోర్టు సూపరిండెంట్ సైదానాయక్, ఏఎస్ఐ ఆనంద్‌నాయక్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు, పిఏసిఎస్ చైర్మన్ రవీందర్‌రెడ్డితోపాటు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు



## హుజూర్‌నగర్ ఆర్డీఓగా జగదీశ్వర్‌రెడ్డి బాధ్యతలు

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 21 ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ రెవిన్యూ డివిజన్ అధికారిగా ఎన్.జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో తన బాధ్యతలు చేపట్టారు. జగదీశ్వర్‌రెడ్డి తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌లో అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్ అధికారిగా పనిచేసి బదిలీపై హుజూర్‌నగర్ ఆర్డీఓగా వచ్చి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన నల్లగొండ ఆర్డీఓగా పని చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ ఆర్డీఓగా పని చేసిన వెంకారెడ్డి జూన్ 7న బదిలీపై మెదక్ జిల్లా జహీరాబాద్ ఆర్డీఓగావెళ్లారు. అప్పటి నుండి హుజూర్‌నగర్ ఇంఛార్జ్ ఆర్డీఓగా కోదాడ ఆర్డీఓ ఎల్.కిషోర్‌కుమార్ పని చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం హుజూర్‌నగర్ ఆర్డీఓగా ఎన్.జగదీశ్వర్‌రెడ్డిని నియమించడంతో ఆ పోస్టును ప్రభుత్వం భర్తీ చేసింది. ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన ఎన్.జగదీశ్వర్‌రెడ్డికి వివిధ మండలాల తహసిల్దార్లు, ఆర్డీఓ కార్యాలయంలో పని చేసే సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**కేతేపల్లి, జూలై 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కందికంటి ముత్తయ్య ఇటీవల మరణించడంతో శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి నివాసానికి వెళ్లి ముత్తయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 20 వేలు ఆర్థిక సమాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కందికంటి రాజశేఖర్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సూర్యాపేట పురపాలికకు '30 కోట్లు నిధుల వరద



**సూర్యాపేట, జనవరి 21,ప్రభాతవార్త:**
సూర్యాపేట పురపాలికకు ' '30 కోట్లు విడుదల చేస్తూ తాజా ఉత్తర్వులు'మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి'అంతర్గత రహదారులు,డ్రైనేజీలు, బ్రిడ్జిలతో పాటు పార్కుల ఏర్పాటుకై'ఇప్పటి వరకు విడుదలైన నిధులు 1390 కోటు పట్టణ ప్రగతి పై మంత్రి జగదీష్ రెడ్డి మార్క్ సూర్యాపేట పురపాలికకు నిధుల వరద పారుతోంది. తాజాగా 30 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటి వరకు 1390 కోట్లతో పట్టణాభివృద్ధి చేపట్టిన సూర్యాపేట పురపాలికకు తాజాగా పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకై 30 కోట్లు విడుదల చేయించిన స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పట్టణాభివృద్ధి పై తనదైన మార్క్ వేసుకున్నారు.తాజాగా విడుదలైన నిధులతో పట్టణంలోనీ అంతర్గత రహదారులు, మారుమూల ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణాలు, కల్వర్టులతో పాటు బ్రిడ్జిల నిర్మాణాలు ,పార్క్ ల ఏర్పాట్లకై వ్యయం చేయనున్నారు. కాగా సూర్యపేట పట్టణ సుందరీకరణతో పాటు పట్టణాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సరించడమే కాకుండా మున్సిపాలిటీ చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో నిధులు మంజూరు చేయించడం మంత్రి జగదీష్ రెడ్డికే చెల్లిందని మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సూర్యపేట పురపాలికకు తాజాగా 30 కోట్లు మంజూరు చేయించినందుకు గాను మంత్రి జగదీష్ రెడ్డికి మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్,పురపాలక శాఖామంత్రి కలువకుంట్ల తారకరామారావు లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**తుంగతుర్తి 21 ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కో ఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏనేకుంట తండాలో కళా బృందంచే పరిసరాల పరిశుభ్రతపై పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వానకాలంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని ఈగలు,దోమలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచి నీటిని మరిగించి తాగాలని ఏ పూటకు ఆ పూట వేడిగా వండుకొని ఆహారం మాత్రమే తీసుకోవాలని, వాన చినుకును ఒడిసి పట్టి ఇంకుడుగుంతలోకి ఇంకెటట్టు చేయాలన్నారు. తడి చెత్త, పొడి చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలన్నారు. వానకాలం జబ్బులకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు భిక్షపతి, శ్రవణ్, శంకర్, సాయి, సుధాకర్, పల్స నిర్మల, స్రవంతి, రాధ, ప్రియదర్శిని, ఇందిరా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జీజేఆర్ కప్ క్రీడలు యువతకు స్ఫూర్తి దాయకం

### కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్



**సూర్యాపేట, జనవరి 21,ప్రభాతవార్త:**
సూర్యాపేట 45వ వార్డు జిజేఆర్ కప్ ప్రథమ, ద్వితీయ , తృతీయ, కన్సోలేషన్, విజేతలకు బహుమతుల అందజేత సూర్యాపేట: జిజేఆర్ కప్ పోటీలు యువతకు స్ఫూర్తి దాయకమని,క్రీడలను విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ప్రోత్సహించడం హర్షణీయమని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ మహావీర్ ఫుడ్ కోర్ట్ నందు ఏర్పాటు చేసిన జిజేఆర్ కప్ నియోజకవర్గం, వార్డ్ స్థాయి పోటీల్లో పాల్గొని గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ,కన్సోలేషన్ క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పుట్టినరోజు ను పురస్కరించుకుని నిర్వహించిన జిజేఆర్ కప్ పోటీల్లో పురుషుల తో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.అరవై ఏళ్లలో లేని అభివృద్ధి ని తొమ్మిదేళ్ళ పాలనలో పట్టణాన్ని ఎంతో అభివృద్ధి ని చేసి ఆచరణలో చూపాడని తెలిపారు.మూడో సారి సూర్యాపేట శాసన సభ్యులుగా, మంత్రి గా జగదీష్ రెడ్డి ని హ్యాట్రిక్ సాధించేలా పట్టణ, వార్డ్ లోని ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్,రాచకొండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం,వార్డ్ అధ్యక్షుడు కుక్కడపు సాలయ్య, వార్డ్ బీసీ సెల్ అధ్యక్షుడు కుక్కడపు భిక్షం,చల్లా సత్యనారాయణ, ఇస్మాయిల్, వాంకుడోతు పద్మ,జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్,యామా సంతోష్, చెస్ సతీష్, వెంకటేష్, సందీప్, కళ్యాణ్ ,పాల్గొన్నారు.

## రైతాంగానికి సరిపడా విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలి..

### సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి డిమాండ్

**సూర్యాపేట, జనవరి 21,ప్రభాతవార్త:**
వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతాంగానికి సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు నర్సింహులగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సీజన్ లో రైతు ప్రతినిధులతో జిల్లా డివిజన్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో పండించే పంటల వారీగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. కానీ జిల్లా రాష్ట్రస్థాయిలో అలాంటి సమావేశాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కారణంగా రైతాంగం ఎరువులు,విత్తనాల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటుందన్నారు. ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేయడం కోసం విడుదల చేయాల్సి ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. లక్ష రూపాయల వరకు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ల కాలంలో వ్యవసాయ రంగాన్ని నాశనం చేసిందన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టడం కోసం తీసుకొచ్చిన చట్టాలను రైతాంగం పోరాడి రద్దుచేయించిందన్నారు. మోడీ కార్పొరేట్ కబంధహస్తాల నుండి దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతాంగం పైన ఉందన్నారు.రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు గత 14 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. మల్టీపర్పస్ పని విధానంతో కార్మికుల పై తీవ్ర పనిభారం మోపుతున్న జీవో నెంబర్ 51 రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్స్ లు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి సూచన చేశారు. గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఇస్తున్న 3 లక్షల రూపాయలు ఏమాత్రం సరిపోవని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. మునగాల ప్రాంతంలో రైతాంగానికి కరెంటు మూడు నాలుగు గంటలు మాత్రమే ఇస్తుండటంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతాంగానికి 24 గంటలు కరెంటు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం హామీ అమలు కావడం లేదన్నారు. రైతులు పేదలు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకొని వారి సమస్యలు పరిష్కారం చేయాలని లేని ఎడల ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి సిపిఎం అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ శాఖ కార్యదర్శి మారం వెంకట్ రెడ్డి నందిపాటి శ్రీరాములు మారవుదయమ్మ సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూరి స్వరాజ్యం ఐద్వా నాయకురాలు బచ్చలకూరి మంగమ్మ జూలకంటి విమలమ్మ పాల్గొన్నారు.

## జాతీయరహదారికి ఇరువైపులా ప్లాంటేషన్

### మొక్కలను నాటి పరిశీలించిన ఎంపిడిఓ



**కట్టంగూర్, జూలై 21 ప్రభాతవార్త**
హైద్రాబాద్-విజయవాడ జాతీయరహదారికి ఇరువైపులా మొక్కలను నాటేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం కట్టంగూర్ మండల పరిధిలోని పామన్‌గుండ్ల శివారు నుంచి అయిటిపాముల శివారు వరకు జాతీయ రహదారి 65పై దాదాపు పది కిలోమీటర్ల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మొక్కలను ఇరువైపులా నాటే చర్యలను ఎంపిడిఓ పోరెండ్ల సునీత ప్రారంభించారు.ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని, పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు.65వ జాతీయ రహదారి వెంబడి 10వేల మొక్కలను నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించుకోగా శుక్రవారం దాదాపు ఒక్కరోజే 3వేల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ప్రతి గ్రామంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, పామన్‌గుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డి, ఎపిఓ కడియం రాంమోహన్, ఇన్‌చార్జి ఈసి శ్రీధర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు ముశం భవాణి, భాస్కర్‌రెడ్డి, వడ్లకొండ అశోక్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## డిండి సర్కిల్ సిఐగా సురేష్



**డిండి, జూలై 21 ప్రభాతవార్త**
డిండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.సురేష్ శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. కాగా గతంలో ఇక్కడ పనిచేసిన పందిరి పరశురామ్ రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కు వెళ్లిన విషయం విదితమే. దీంతో ఎస్.సురేష్‌ను డిండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ ఐజి ఉత్తర్వులు జారీచేయడంతో శుక్రవారం విధుల్లో చేరారు.ఈసందర్భంగా సిఐ సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. హైవేపై మద్యం సేవించి వాహనాలను నడిపితే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు శాంతిభద్రతలకు సహకరించి ప్రశాంతంగా ఉండేందుకు తోడ్పాటునందించాలన్నారు.

## ఇంటింటికి యూత్ డిక్లరేషన్ కరపత్రం పంపిణీ: లోకేష్

**ఆలేరు, జూలై 21, ప్రభాతవార్త:**
హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ యువతకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియచేసే విధంగా ఆలేరు మండల పరిదిలోని యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు కలకుంట్ల లోకేష్, పట్టణ యూత్ అధ్యక్షులు జూకంటి సంపత్ ఆధ్వర్యంలో గుండ్లగూడెం గ్రామంలో యూత్ డిక్లరేషన్ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పిలుపుమేరకు శివసేనారెడ్డి, పుట్టగిరిగౌడ్ జిల్లా అద్యక్షులు బిరె నరేష్ నియోజకవర్గ యూత్ అద్యక్షులు నందరాజ్‌గౌడ్, ఆదేశాల మేరకు డిక్లరేషన్ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాగానే చేసే పనులను కరపత్రం రూపంలో తెలియజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దరావత్ శివ, గుండ్లగూడెం యూత్ అధ్యక్షులు చెక్కిళ్ల ప్రశాంత్, మండల సోషల్ మీడియా ఇంచార్జి తెజవత్ రాహుల్, లక్కాకుల సాయి, రాజేస్, కార్తీక్, విజయ్, అరుణ్, ఉదయ్, సన్నీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ క్రైం, జూలై 21 ప్రభాతవార్త

మణిపూర్ అమానుష ఘటనను నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరసన చేపట్టి ప్రధాని మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జి.మాధవి మాట్లాడుతూ యావత్ భారతావని సిగ్గుతో తల దించుకోవాల్సిన సంఘటన మణిపూర్‌లో చోటు చేసుకుందని, రెండు నెలలుగా రాష్ట్రంలో మారణహోమం జరుగుతున్నప్పటికీ అ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ అమానుష ఘటనలకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రాజీవ్‌చౌక్ వద్ద ప్రధాని మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణమ్మ, సరస్వతి, స్వరాజ్యలక్ష్మి, భాగ్య, సుజాత, పద్మ, లలిత, జాను తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని..మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి మంత్రికి వినతి

మిర్యాలగూడ రూరల్, జూలై 21 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి వెంటనే సమ్మెను విరమింపజేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శుక్రవారం హైద్రాబాద్‌లో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్‌తో కలిసి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో సుమారు 50వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారని, వారంతా ఎస్‌సి,ఎస్‌టి బలహీన వర్గాలకు చెందిన వారని, తమ అరోగ్యాలను లెక్క చేయకుండా గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల అరోగ్యాలను కాపాడుతున్నారన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలన్నారు. పంచాయతీ సిబ్బంది యూనియన్‌తో చర్చలు జరిపి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించాలి

### ....తహసీల్దార్ ప్రమీల

త్రిపురారం,21జూలై,ప్రభాతవార్త:

భారత ఎన్నికల కమీషన్ మార్గ నిర్దేశాలకు అనుగుణంగా ఓటరు జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా తుది జాబితాను రూపొందించాలని తహసీల్దార్ కెపి ప్రమీల అన్నారు. స్థానిక కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఓటరు జాబితా రూపకల్పలనపై సూపర్వైజర్లు,బూత్‌స్థాయి అధికారులకు శ్రీనివాస్ ఆధ్వర్యంలోని బృందం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో పాటించవలసిన విధి విధానాలను ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల సహకారంతో సంబందిత బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి అర్హులైన ఓటర్లను ఫారం 6ద్వారా ఓటర్లుగా నమోదు అయ్యేలా చూడటంతోపాటు ,శాశ్వత వలసవాసులు, చనిపోయిన వారి పేర్లను గ్రామ సభలద్వారా తొలగించడంతోపాటు ఇంటి నెంబర్లు సవరించడం, కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు అయ్యేలా చూడాలన్నారు. మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలలోని ఓటరు నమోదు పర్యవేక్షణ ఐదుగురు సూపర్వైజర్లు పర్యవేక్షిస్తారని అన్నారు.బిఎల్‌వోలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు గాదె సైదులు,జరీనా ఫాతిమా, గుండెబోయిన సైదులుయాదవ్, వంగూరు యూస్నీ,పిట్టల నర్సింహ, బూత్ స్థాయి అధికారులు,తదితరులు ఉన్నారు.




## సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

మిర్యాలగూడ క్రైం, జూలై 21 ప్రభాతవార్త

సంక్షేమ హాస్టళ్లన్నింటిలో మౌలిక వసతులు కల్పించాలని టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్‌సి,ఎస్‌టి, బిసి హాస్టళ్లను సందర్శించిన అనంతరం అయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి దుస్తులు, నోట్స్ అందించి మెనూ అమలు చేసి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకపంగ కాశయ్య, రూపావత్ రమేష్‌నాయక్ నవీన్, సంపత్, సందీప్, రఘు, హరిబాబునాయక్, రాజేష్, నవీన్‌నాయక్, చందు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలి: జిల్లా కో-అర్డినేటర్ కోటయ్యయాదవ్

మిర్యాలగూడ క్రైం, జూలై 21 ప్రభాతవార్త

యువత పోటీ పరీక్షల్లో విజయం సాధించడంతో పాటు తనతో ఉన్నా సమాజాభివృద్ధికి తోడ్పాడాలని కస్తూరి ఫౌండేషన్ జిల్లా కో-అర్డినేటర్ గుడిపాటి కోటయ్యయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల, సమానత్వపు సాధికారిక ఫలాలను ముందు తరాలకు అందించడానికి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, పోలేబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటుదాం సంరక్షించుకుందాం

త్రిపురారం,21జూలై,ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం, నాటిన మొక్కలను సంరక్షించుకుందాం అని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు.హరితహా రంలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోఎంపిడివో అలివేలు మంగమ్మతో కలిసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయ,పాఠశాలల ఆవరణలు,ఖాళీ ప్రదేశాలలో చెరువు,కాలువగట్లు తదితర ప్రదేశాలలో మొక్కలను నాటాలని,నాటిన మొక్కలను వ్యక్తిగతంగా దత్తత తీసుకుని సంరక్షించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపివో దూపాటి భిక్షంరాజు,ఈసి కిరణ్,సీనియర్ అసిస్టెంట్ తోటి శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న,తదితరులు ఉన్నారు.




## రేపు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మిర్యాలగూడ రూరల్, జూలై 21 ప్రభాతవార్త

ఈనెల 23న మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో చేపట్టిన అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహ అవిష్కరణ విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మంద శివ, కిరణ్‌లు కోరారు. శుక్రవారం కరపత్రాలు అవిష్కరించిన వారు మాట్లాడుతూ వెనుకబడిన కులాల అభ్యున్నతికి మార్గదర్శనం చేసిన మహనీయుల విగ్రహాలను మంద కృష్ణ చేతులమీదుగా అవిష్కరించనున్నట్లు తెలిపారు. దళితులు, విద్యావంతులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీని పూర్తిగా కట్టడి చేయాలి

మిర్యాలగూడ రూరల్, జూలై 21 ప్రభాతవార్త



రైతు వ్యతిరేక విధానాలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ పార్టీని పూర్తిగా కట్టడి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణం ఎంపిడిఓ కార్యాలయంలోని రైతు వేదిక వద్ద మూడు పంటలు బిఆర్‌ఎస్ నినాదం-మూడు గంటల కరెంట్ కాంగ్రెస్ విధానం పేరుతో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ మూడుగంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానాన్ని ప్రజలకు వివరించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, చిట్టిబాబునాయక్, ఏడుకొండలు, పులి జగదీష్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు దాములూరి రంగారావు, భాణావత్ కళమ్మసైదయ్యనాయక్, దుండిగల యాదమ్మశ్రీనివాస్, డైరెక్టర్ యాదగిరి, బిక్షానాయక్‌తో పాటు ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, గ్రామపార్టీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ఇండ్లలో చోరీ..నగదు బంగారం అపహరణ

మిర్యాలగూడ క్రైం, జూలై 21 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో గురువారం రాత్రి నాలుగు ఇళ్లలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..భాగ్యనగర్‌కాలనీలోని భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గంగాధర్, సైదులు వ్యక్తి గత పనులపై వేరే ఊరికి వెళ్లగా వారి ఇళ్లలో దొంగతనం జరగ్గా అరు తులాల బంగారం,400 గ్రాముల వెండి, రెండు లక్షల 60వేల నగదుతో పాటు 50వేల విలువైన డాలర్స్ దొంగిలించినట్లు గుర్తించారు. చోరీ జరిగిన ఇండ్లను శుక్రవారం మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి పరిశీలించగా, వేలిముద్రలను క్లూస్‌టీమ్ సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం పట్టు విడనాడాలి

పెన్‌పహాడ్, జూలై 21 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మెపై ప్రభుత్వం పట్టు విడనాడాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. శుక్రవారం 16వ రోజు సమ్మెలో భాగంగా గ్రామపంచాయితీ కార్మికులు ఎంపిడివో కార్యాలయం ముందు నిర్వహించిన భజనలు, ఆటపాటలతో నిరసన వ్యక్తం చేయగా వా రిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య నిర్మూలనకు స్వచ్ఛత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పంచాయితీ కార్మికుల న్యాయమైన పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె విరమింపజేయాలని కోరారు. గ్రామపంచాయితీ కార్మికులు గ్రామపంచాయితీలో దళిత, బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలు ఎక్కువగా పనిచేస్తున్నారన్నారు. వారి కష్టానికి తగిన విధంగా వారికి వేతనాలు లేవని, ప్రాణాలు పణంగా పెట్టి సేవలందిస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. జీవో 60 ద్వారా కార్మికులకు కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలని కానీ కేవలం రూ. 9500 మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. మూడు, నాలుగు నెలలు గడిచినా వారికి వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచకపోగా పనిభారం పెంచడానికి జీవో నెంబర్ 51 మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రణపంగ వెంకన్న, నకిరేకంటి నర్సయ్య, జిపి కార్మికులు ఏడుకొండలు, రవి సైదులు, దూదియా, నరేష్, ఎల్లమ్మ, ముత్తమ్మ, నాగరాజు, వెంకన్న, శివ, చిన్నపంగి శ్రీను పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

మోతె, జూలై 21 ప్రభాతవార్త



తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె 16వ రోజు కొనసాగింది. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ కార్మికులకు రూ. 19500 వేతనాలు ఇవ్వాలని, కేటగిరి వారీగా వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద భీమా రూ. 10 లక్షలు ఇవ్వాలని, అందరికీ గుర్తింపు కార్డులు, సంవత్సరానికి రెండు జతల దుస్తులు, చెప్పులు, కొబ్బరి నూనె, ఇవ్వాలని, కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. మున్సిపల్, ఇతర ఉద్యోగులకు వేతనాలు పెంచిన ప్రభుత్వం గ్రామపంచాయితీ కారి ్మకులకు కంటి తుడుపు చర్యగా రూ. 1000 పెంచడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో అందరి కంటే ఎక్కువగా సమయ పాలన లేకుండా పనిచేసేది గ్రామపంచాయితీ కార్మికులేనన్నారు. ఆరోగ్యకరమైన గ్రామాలను నిర్మిస్తున్న సఫాయి కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదని, మల్టీపర్పస్ విధానం వలన అనేక మంది గ్రామపంచాయితీ కార్మికులు చనిపోతున్నందున వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరశురాములు, తిరపయ్య, నాగరాజు, సక్క లక్ష్మీనారాయణ, అకుల, వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం దేశంలో అభివృద్ధిలో ముందంజ

మోతె, జూలై 21 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిళ్లగూడెం రైతు వేదికలో జరిగిన రైతుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనాదక్షతతో వ్యవసాయ రంగం గొప్పగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతుబంధు అందించడ ం, గోదావరి, కృష్ణా బేసిన్ నుండి సాగు నీటిని అందించడం కారణంగా సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తున్నారన్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. మూడు పంటలకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలో కేవలం మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందన్నారు. కరెంట్ లేక బోర్లు, మోటార్ల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యవసాయ రంగంపై అవగాహన లేదని, వాళ్ల అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలు అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంపై సమగ్ర అవగాహన కలిగిన ఏకైక నాయకులు సిఎం కెసిఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. విద్యుత్ కొనుగోలులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు. ప్రజా ఆమోదమగ్యమైన పాలన తెలంగాణలో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సింగిల్‌విండో చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పొనుగోటి నర్సింహారావు, మాజీ ఎంపిపి ఆరె లింగారెడ్డి, మాజీ జెడ్పీటీసి నవీలే పుష్ప రామకోటయ్య, షేక్ జానిపాషా, మద్ది మధుసూదన్‌రెడ్డి, వాసంశెట్టి రమేష్, గుండాల గంగులు యాదవ్, కోటేష్, ఎంపిటిసిలు సంద్ర పద్మ మధుసూదన్, కవిత, మహేందర్, కండక్టర్ వెంకన్న, నూకల శ్రీనివాస్‌రెడ్డి, దోసపాటి నరేష్, దేవయ్య, నవీన్, నాగార్జున, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో సీఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ఎఫ్‌సిఐకు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని రైస్ మిల్లర్లు, ఎఫ్‌సిఐ, సివిల్ సప్లయ్ అధికారులతో సీఎంఆర్ సేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మిల్లర్లకు కేటాయించి సీఎంఆర్ డెలివరీ చేసేందుకు సరిపడా గోదాంలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని మిల్లర్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాలు, హమాలీల కొరత, రైల్వే వ్యాగన్స్ సకాలంలో రాకపోవడంతో సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందిం చలేకపోతున్నామని తెలిపారు. 2022 రబీ, 2023 ఖరీఫ్ సీజన్‌ల సేకరణకు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ కావాల్సి ఉందని, ముందుగా 77 వేల మెట్రిక్ టన్నుల నిల్వలకు సరిపోను స్థలాన్ని, మిగిలిన బియ్యం నిల్వలకు త్వరలో గోదాములు కేటాయిస్తామని ఎఫ్‌సిఐ అధికారులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఆర్ డెలివరీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. బియ్యం నిల్వలకు సరిపోను గోదాములను కేటాయించాల్సిన భాధ్యత ఎఫ్‌సిఐపై ఉన్నందున తగిన ఏర్పాట్లు సకాలంలో చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ ఏరియా మేనేజర్ వరుణ్‌సూద్, జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఆర్‌డివో జగదీష్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వట్టెజానయ్య యాదవ్, డిఎం సివిల్ సప్లయ్ రాంపతి, పుల్లయ్య, రైస్ మిల్లు యజమానులు, ఎఫ్‌సిఐ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## సూర్యాపేట డిపో నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సులు

సూర్యాపేట కల్చరల్, జూలై 21 ప్రభాతవార్త

తమిళనాడులోని అరుణాచలేశ్వరుని గిరి ప్రదర్శన చేయాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రతి పౌర్ణమికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని టిఎస్ఆర్‌టిసి నిర్ణయించింది. రానున్న పౌర్ణమిని పురస్కరించుకుని జూలై 31న ఉదయం 7 గంటలకు స్థానిక కొత్త బస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలు దేరుతుందని డిపో మేనేజర్ సురేందర్ తెలిపారు. మొదటగా కాణిపాకంలో గణనాధుని దర్శనం అనంతరం అదే రోజు రాత్రి 11 గంటలకు అరుణాచలంకు బస్ చేరుతుందని తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున గిరి ప్రదర్శన, మధ్యాహ్నం తిరువనా ్నమలై నవ శివలింగాల దర్శనం ఉ ంటుందన్నారు. అనంతరం గోల్డెన్ టెంపుల్ చేరుకుని అక్కడ దర్శనానంతరం రాత్రి 7 గంటల సమయంలో తిరుగు ప్రయాణమై మరుసటి రోజు(ఆగస్టు 2) బుధవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేటకు చేరుకోనున్నట్లు తెలిపారు. టిక్కెట్ ధర ఒక్కరికి రూ. 3500గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇక నుండి ప్రతి పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్ సర్వీస్ నడుపుతున్నట్లు తెలిపారు. పౌర్ణమికి పది రోజుల ముందు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవాలన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు,వాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి.

సూర్యాపేట, జనవరి 21,ప్రభాతవార్త:

చింతారెడ్డి చంద్రకళ, ఛైర్ పర్సన్ ,5వ స్థాయీ సంఘ సమావేశము (మహిళా,శిశు సంక్షేమం) అధ్యక్షతన జి.ప్ర.ప. కార్యాలయము సూర్యాపేట నందు నిర్వహించనైనది. గౌరవ ఛైర్ పర్సన్ గారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను ఇట్టినీ లు ,సూపర్ వైజర్ లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని,అంగన్వాడీ కేంద్రాలు,వాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని , సరియైన పోషకాహారం అందించి పిల్లల ఆరోగ్య స్థాయిని మెరుగు పరచుటకై సూచించినారు.ఇట్టి సమావేశములో గౌరవ జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు శ్రీమతి బొలిశెట్టి శిరీష చిలుకూరు గారు, ముఖ్యకార్యనిర్వహణాధికారి జి.సురేష్ గారు, 5వ స్థాయీ సంఘమునకు సంబంధించిన జిల్లా స్థాయీ అధికారులు పాల్గొనారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సరంక్షించాలి

పెన్‌పహాడ్, జూలై 21 ప్రభాతవార్త



తెలంగాణ హరితహారంలో భాగంగా ప్రతి ఇంటికి అందిస్తున్న మొక్కలను స్వీకరించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ మామిడి వెంకన్న కోరారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో హరితహారంలో భాగంగా ప్రతి ఇంటికి వన నర్సరీ ద్వారా పెంచిన మొక్కలను అందించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో రాష్ట్రంలో అటవీ సంపదను పెంపొందించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు తొమ్మిది విడతలుగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి అటవీ సంపదను పెంపొందించారని తెలిపారు. హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి దారావత్ రమేష్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి సుధాకర్, గ్రామస్తులు మామిడి సైదులు, యరమాద శంకర్, రామాచారి, కృష్ణయ్య, కాశమ్మ, సైదులు, సతీష్, పార్వతమ్మ, అనూష, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపిన గ్రామపంచాయతీ సిబ్బంది

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
అనకాపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహా మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాల పెంపు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను గ్రామపంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరకల స్వామి, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం యాదవ్, కోశాధికారి తూటి కృష్ణ, ప్రచార కార్యదర్శి ఋషి శేఖర్, దానావత్



మల్లేష్, ముఖ్య బాలాజీ రాజు, కార్యవర్గ సభ్యులు వలుగుల ప్రశాంతి, భువనేశ్వరి, ప్రభాకర్ పోశమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, వరమ్మ, ఆంజనేయులు, కృష్ణయ్య, ఆశీర్వాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వలిగొండ, ప్రభాతవార్త :**



మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం మండలంలోని సంగెం భీమ లింగం కాలువ వద్ద గల రాజ్‌వేను పరిశీలించి ప్రయాణీలకును అప్రమత్తం చేసేందుకు గ్రామ సర్పంచ్ కీసరి రామిరెడ్డికి తగు సూచనలు చేశారు. ఈ దారిగుండా వాహనదారులను గ్రామ యువతనే మళ్ళించాలని, యువత ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మీకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఎలాంటి అవాశృతులు చోటు చేసుకున్నా సమాచారం అందించాలని అన్నారు. ఆయన వెంట రామన్నపేట సీఐ మోతీరామ్, వలిగొండ ఎస్సై పెండాల ప్రభాకర్‌లు ఉన్నారు.

# మండలంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**
శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అందజేశారు. ఆలేరు శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు ఎలిమినేటి కమలమ్మ రూ.42వేలు, మల్లం నవీన్ గౌడ్ రూ.32వేలు, యాస రామచంద్రారెడ్డి రూ.25వేలు, కొండపల్లి సాయిలు రూ.22,500లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎంఆర్ఎఫ్ తెలంగాణలో పార్టీలకు అతీతంగా పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవినిలా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కోరేవెంకన్న, సెక్రటరీ జనరల్ పాశం ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ



గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు తవిటి వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, రైతు కోఆర్డినేటర్స్ స్వామి గౌడ్, నాతిరాజు గౌడ్, మండల నాయకులు అబ్బ సాయిలు, మాద సత్తయ్య గౌడ్, మజ్జిగ రాంబాబు, యాస వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మోటకొండూర్, ప్రభాతవార్త :**



మోటకొండూర్ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల జేఏసీ చైర్మన్ కొల్లూరు ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె శుక్రవారం 16వ రోజుకు చేరుకుంది. మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేసి శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో గొప్పలుగా చెబుతూ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ ఇప్పటి వరకు కనీస వేతనం అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి, బొట్ల గణేష్, గంధమాల నరసింహా, శాతం పాండు, ఇంద్రాల రామచంద్ర రాములు, సుధర్శన్, లక్ష్మీనరసయ్య, మణెమ్మ, మల్లమ్మ, చంద్రకళ, యాదగిరి, కిష్టయ్య, పరుశురాములు, లలిత, ఈరమ్మ, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఓపిఎస్ రధ యాత్రను విజయవంతం చేయాలి

**భువనగిరి ప్రభాతవార్త:**
సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని, ఈనెల 16 నుండి టీఎస్ సిపిఎస్సియు సంకల్ప రథయాత్రలో సిపిఎస్ ఉద్యోగులు వారికి మద్దతుగా ఓపిఎస్ ఉద్యోగులు పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు సిద్దగోని వెంకటరమణ కోరారు. అబ్ నహీతో కబ్ నహీ అని టిఎస్‌సిపిఎస్‌సియు రాష్ట్ర నాయకులు తలపెట్టిన పాత పెన్షన్ సంకల్ప సాధన రథయాత్ర ఈనెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు యాదాద్రి కలెక్టరేట్‌కు చేరుకుంటుందని అన్నారు. కలెక్టరేట్‌లోని దాదాపు 20కిపైగా శాఖల ఉద్యోగులను కలిసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ఈయు జిల్లా సహాధ్యక్షులు ప్రదీప్, రామ్‌మోహన్, నర్సింహా, జిల్లా



కోశాధికారి, రవీందర్, శ్రీధర్, రాఘవేందర్, నరేష్, సందీప్, దినేష్, శివ, మల్లేష్, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రమాదకర బ్రిడ్జిల వద్ద బీఎస్పీ ఆందోళన, ధర్నా

**రాజాపేట ప్రభాతవార్త:రాజాపేట**
మండల పరిధిలోని కుర్రారం వెళ్లే రోడ్డులోని ప్రమాదకరంగా ఉన్న దోసలవాగు, అత్యంత ప్రమాద పరిస్థితిలో ఉన్న దూదివెంకటాపురం వాగుపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని బీఎస్పీ రాజాపేట మండలాధ్యక్షులు కొమ్ము ప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్, కొమ్ము ప్రకాష్ మాట్లాడుతూ.. గత సంవత్సరం ఇదే దోసలవాగులో ఇద్దరు అమ్మాయిలు కొట్టుకుపోయి మరణించినా స్థానిక ఎమ్మెల్యే ఎందుకు ఇంతవరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదని ప్రశ్నించారు. దత్తత తీసుకున్న దూది వెంకటాపురంలో నిత్యం వందలాది వాహనాలు వెళ్లే బ్రిడ్జ్ పూర్తి శిధిలావస్థకు చేరినా పట్టించుకునే నాథులు లేరని దుయ్యబట్టారు. ప్రజల బాగోగులు ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలి వినీతి, అక్రమ సంపాదనే ధ్యేయంగా మారిందిన, పాలకుల తీరుపై ఎద్దేవా చేశారు. అనంతరం మండల కేంద్రంలో 16 రోజులకు చేరుకున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేసి వారికి రూ.2వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా మహిళ కన్వీనర్లు కొమ్ము సరిత, పసునాది సంతోష, జిల్లా కమిటీ సభ్యులు అన్నంపట్ల బలస్వామి, పాండు, దాసు, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ మోరిగాడి శ్రీశైలం, నియోజకవర్గ అధ్యక్షులు వల్లూరి సుధాకర్, కోశాధికారి సోమరుషి, యాదయ్య, నియోజకవర్గ మహిళ కన్వీనర్ ఎర్రగుంట సహని, రాజాపేట మండల మహిళ కన్వీనర్ కొమ్ము శిరీష, పాముకుంట, బొందుగుల సెక్టార్ కన్వీనర్లు గోళ్ళూరి అశోక్, వెంకటాపురం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 346వ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

**రాజాపేట ప్రభాతవార్త:**
మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం 346వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు, చల్లురిచిన్న పోచయ్య, ఎలగందుల శ్రీనివాస్, సీసాశ్రీపతి, బల్ల నరహరి, కటకం నగేష్, గుజ్జ రంచంద్రం, బల్ల మహేష్, కటకం శివ, కటకం ప్రశాంత్, గోళి కిరణ్, బొమ్మ నవిన్, కటకం గణేష్, గణపురం నర్సింహులు, లెల్లెవటిపాపిరెడ్డి, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షల మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలో అన్ని గ్రామాల అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ సుధాహేమందర్‌గౌడ్

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమందర్‌గౌడ్ శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. యాదగిరిగుట్ట పట్టణంలోని 8వ వార్డుకు చెందిన కైరకొండ ప్రశాంత్‌కు రూ.35వేలు, పంబాల నర్సింహాకు రూ.60వేలు,సత్యనారాయణకు రూ.60వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, మిట్ట వెంకటయ్య, పేరబోయిన సత్యనారాయణ, అంకం నర్సింహా, ఎం.డి.యాకుబ్, రాజు, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# బిఎల్‌వోలు శ్రద్ధగా ప్రతి ఇంటిలో సర్వే చేయాలి

## - ఓటర్ల జాబితాలు సక్రమంగా ఉండాలి

*మేళ్ళచెరువు జూలై 21 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన నూతన ఓటర్ల జాబితాపై మండలస్థాయి బిఎల్‌వోల శిక్షణ సదస్సులో అధికారులు కొల్లు దామోదర్‌రావు, లావణ్య మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గల బిఎల్‌వోలు తమ తమ గ్రామాలలో ప్రతి ఇంటికి శ్రద్ధగా వెళ్లి నూతన ఓటర్ల నమోదులు, తొలగింపులు, నూతన ఓటర్ల జాబితా కార్యక్రమాలను శ్రద్ధగా, బాధ్యతగా నిర్వహించాలని కోరారు. వివాహమైన ఆడపిల్లల ఓట్లను తొలగించి బదిలీ చేయాలని, మరణించిన వారి ఓట్లను తొలగించాలని, ఓటులేని యువతీ, యువకుల నూతన ఓటు న క్రమంగా నమోదు చేయాలని, ఓటు నమోదుకు, ఓటు తొలగింపులకు ఆధార్‌కార్డ్,పుట్టిన తేది నిర్ధారణ సర్టిఫికెట్లు సక్రంగా తీసుకోవాలని, ప్రతి




ఓటర్ సెల్‌నెంబర్ నమోదు చేయాలని, ప్రతి వీధిలో ప్రతి ఇంటికి తప్పనిసరిగా వెళ్లాలని అన్నారు. ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపుల ఫారమ్‌ల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ శిక్షణలో రెవిన్యూ అధికారులు గార్లపాటి వాసుదేవరావు, మ ంత్రి ప్రగడ శశిధర్, రవీందర్‌తోపాటు అన్ని గ్రామాలకు చెందిన 41మంది బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యల పట్ల ముఖ్యమంత్రి శ్రద్ధ చూపాలి

*మేళ్ళచెరువు జూలై 21 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం 16వరోజు జరిగిన గ్రామపంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల సమ్మె శిబిరంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు మంధా రవి మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని, సిబ్బంది కుటుంబాలకు న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కరించేందుకు శ్రద్ధ చూపాలని రా ష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ. 25వేలు ఇవ్వాలని, న్యాయమైన కోరె ్కలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న సిబ్బంది మోకాళ్లపై వివిధ రకాల నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సమ్మె శిబిరంలో అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె



సత్యం, చినపంగు కోటయ్య, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, సద్దెల, చలమంచి వెంకటేశ్వర్లు,నాగిరెడ్డి, మోషయ్య, వీరయ్య, కాశయ్య, ఉపేందర్,కిరణ్, నాగరాజు, సైదాచారి, నవీన్, అప్పమ్మ, కుమారి, భూలక్ష్మి, మరియమ్మ, సీతమ్మ, జ్యోతి, రాణి, వనితతోపాటు అన్ని గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పశువైద్యశాల భవనం

*చింతలపాలెం జూలై 21 ప్రభాతవార్త*

మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో పశువైద్యశాలను ఎప్పుడో నిర్మించి సుమారు 1980సంవత్సరంలో పురాతన కాలంనాటి కాలం చెల్లిన భవనంలో పశువైద్యాధికారితోపాటు పశువుల యజమానులు అనేకఅవస్థలు పడుతున్నారు. సరిపడా సిబ్బంది సైతం లేకపోవడంతో పనిభారం ఎక్కువ అవుతోంది. శిధిలావస్థకు చేరిన భవనం ఏక్షణంలో కూలిపోతుందో తెలియక వైద్యాధికారి బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. అయినా పాలకులు, అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదు. ఆరకొర గదులతో మందులు నిల్వ చేయాలన్నా, సంచార వైద్యశాల సిబ్బంది ఉండాలన్నా ఇబ్బందిగా ఉంటుంది. చిన్నపాటి వర్షానికై పై కప్పు ఊడిపోతుండటం, గదుల్లోకివర్షపునీరు రావడంతో వర్షాకాలంలో నానాతంటాలు పడుతున్నారు. మండలపరిధిలోని దొండపాడులో గల ప్రాథమిక వైద్యశాల శిథిలావస్థకు చేరింది. పశువైద్యశాల భవనం నిర్మించిన నాటినుంచి నేటి వరకు భవనం ఆధునీకరణకు నోచుకోలేదు. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితుల్లో వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ భవనానికి సంబంధించి నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు అయి సంవత్సరాలు గడుస్తున్నా ఎవరు కూడా దీనిని గురించి




పట్టించుకోవడం లేదు.ఎపుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి .. బి.మధు, పశు వైద్యాధికారి ప్రతిరోజు ఇక్కడ 30నుండి 40 వరకు జంతువులకు వైద్యసేవలందిస్తున్నాం. నాటి నుంచి నేటి వరకు భవనం ఎలాంటి ఆధునీకరణకు నోచుకోలేదు. ఒక పక్క స్లాబ్ పెచ్చులూడిపడుతున్నాయి. ఎపుడు ఏం జరుగుతుందో తెలియక భయంతో ఉన్నాం . శిధిలమైపోయిన పశువైద్యశాల పాత భవనాన్ని కూల్చివేసి అదే స్థలంలో అత్యాధునిక సదుపాయాలతో నూతనంగా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని పశువైద్యాధికారి మధు కోరుతున్నారు.

# ధాన్యం పండించడంలో దేశంలోనే తెలంగాణ అగ్రభాగం

*నల్లగొండటౌన్ జూలై 21 ప్రభాతవార్త*

ఒకప్పుడు మూడు లక్షల టన్నుల ధాన్యం పండించలేని తెలంగాణ రాష్ట్రం ఈనాడు మూడు కోట్ల టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే అగ్రభాగాన నిలిచిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తమ నిధుల నుండి రూ.10లక్షలు వెచ్చించి గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నవీకరించిన మొదటి అంతస్తు భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతోమంది బలిదానాలు చేసినా సంకుచిత రాజకీయాలతో తెలంగాణను అడ్డుకున్నారని పేర్కొన్నారు. నేడు కెసిఆర్ నాయకత్వంలో అకుంఠిత దీక్షతో అహింసా పద్ధతులతో మీ అందరి సహకారంతో చావు అంచుల వరకు వెళ్లి ఢిల్లీ నాయకుల మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని అన్నారు. తెచ్చిన తెలంగాణను బంగారు తెలంగాణగా దేశంలోనే అగ్రభాగాన నిలిపారని, కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నారన్నా రు. శాసనసభ్యుడిగా తను గెలిపించిన తర్వాత కెసిఆర్ దత్తత తీసుకున్న నల్లగొండను రూ.1200కోట్లకు పైగా ఖర్చు చేసి




సుందరవనంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికి కేవలం 25శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని మరో 75శాతం పనులకు నిధులు కేటాయించబడి పనులు పురోగతిలో ఉన్నాయని, మరో రెండు సంవత్సరాల తర్వాత అవి పూర్తయి నల్లగొండ రూపురేఖలే మారతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, టీఎన్‌జీవోల జిల్లా అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటరెడ్డి, శంకర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త



# మణిపూర్ మహిళల సంఘటనలో ప్రధానమంత్రి రాజీనామా చేయాలి

*మేళ్ళచెరువు జూలై 21 ప్రభాతవార్త*




మండలకేంద్రమైన మేళ్ళచెరువు ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన మహిళ సంఘాల నిరసనల కార్యక్రమంలో రాష్ట్ర మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలకు ఘోర పరాభవం, ఘోర అవమానం జరిగిన సంఘటనలో భారత ప్రధాని మోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే భారత సాంప్రదాయం చాలా గొప్పదని, మహిళలను గౌరవించే సాంప్రదాయం మన భారతదేశంలోనిదని, ఇంతటి గొప్పదేశంలో మహిళలకు అవమానాలు, అన్యాయాలు జరగడం చాలా బాధాకరమని ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమాలలో మహిళ సంఘాల నాయకురాళ్లు ఉప్పతల వెంకటమ్మ, సాంబ,వీరమ్మ, లక్ష్మమ్మ, మరియమ్మ, కోటేశ్వరమ్మతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నిందితులను తక్షణమే ఉరి తీయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 21 ప్రభాతవార్త*



సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ ఘటనలో ఇద్దరు మహిళలను అత్యాచారం జరిపిన నిందితులను తక్షణమే ఉరి తీయాలని భారత జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ భారత జాతీయ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో హుజూర్‌నగర్– మట్టపల్లి బైపాస్ రోడ్‌లో ప్రధానిమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగిస్తుంటే రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏం చేస్తుందని, ఈ మతోన్మాదులకు బుద్ధి చెప్పాలంటే వెంటనే ఉరి తీయాలన్నారు. దేశంలో అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వాలు ఇకనైనా కళ్లు తెరిచి మహిళలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షురాలు పిచ్చమ్మ, సోమగాని లక్ష్మమ్మ, పాలకూరి మమత, సిగనం పుల్లమ్మ, ఎస్‌కె.రేష్మ, వీరమ్మ, జాన్సీ, ఫాతిమా, పులిపద్మ, తిరుపతమ్మ, లక్ష్మి, రామనరసమ్మ , సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమ నిబంధనలపై బిఎల్‌వోలు అవగాహన కలిగిఉండాలి

*చింతలపాలెం జూలై 21 ప్రభాతవార్త*

ఎన్నికల నియమ నిబంధనలపై బిఎల్‌వోలు అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ వాజిద్ అలీ అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై బిఎల్‌వోలకు ఒకరోజు శిక్షణ తరగతులను శుక్రవారం మండలకేంద్రంలోని రైతు వేదిక నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. కొత్త ఓట్ల నమోదులో, తొలగింపులో ఖచ్చితమైన ఆధారాలు ఉంటేనే బిఎల్‌వోలు మార్పులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ డిటి సుధారాణి, ఎంఆర్ఐ సైదా, ఏఆర్ఐ ఆత్రేయ, వివిధ గ్రామాల బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




తిరుమలగిరి 21 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గత 16 రోజులుగా కార్మికులు చేస్తున్న సమ్మెలో పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బంది 16 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లు సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ చేయాలని కోరారు. గ్రామాలలో మల మూత్రాలను, కుక్కలు, పందులు చనిపోతే దుర్వాసన వెదజల్లుతున్న శుభ్రం చేసే వాళ్లే గ్రామపంచాయతీ సిబ్బంది అన్నారు. కరోనా సమయంలో దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు తాళం వేసిన గ్రామపంచాయతీ సిబ్బంది మాత్రం కరోనాను లెక్క చేయకుండా ప్రాణాలు పణంగా పెట్టి ప్రజల మధ్య ఉండి సేవలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బక్కయ్య, నాగయ్య, శోభ, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



జాజిరెడ్డిగూడెం 21 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో మన ఊరు మన బడి పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం కింద నిధులు మంజూరు చేసి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, ఎంపిఓ సందీప్‌కుమార్, సర్పంచ్ రామావత్ పీరమ్మ, కో ఆప్షన్ మెంబర్ హమీద్, ఏఈ అశోక్, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ప్రధానోపాధ్యాయులు ధర్మయ్య, విద్యా కమిటీ చైర్మెన్ సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సైదులు, లక్ష్మీకాంతరెడ్డి, మురళి, భీమడు, పాండు, వెంకన్న, సాంస్కృతిక కళాకారుడు మేడిపల్లి వేణు, మహేష్, సురేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలి



ఆలేరు, జూలై 21, ప్రభాతవార్త:

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్ చేసిన దోషులను వెంటనే శిక్షించాలని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంఘటన చాలా దిగ్భ్రాంతికి గురిచేసింది. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్ చేసిన సంఘటనపై దేశవ్యాప్తంగా విమర్శల వర్షం కురుస్తుంది. దళిత సంఘాలు మహిళ సంఘాలు ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అందరూ చూస్తుండగా ఊరేగించడం చుట్టుపక్కల వారు చూస్తూ ఉండడం చాలా సిగ్గుచేటు. ఈ ఘటన మన సమాజానికి మచ్చ దేశంలో మహిళల గౌరవానికి భద్రత ఎక్కడిది రెండు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనకు ప్రభుత్వం ఎందుకు స్పందించట్లేదు. పార్లమెంట్ దద్దరిల్లేల విపక్షాలు మణిపూర్ సంఘటన చోటు చేసుకుంటున్న పరిణామాలపై మోడీ ప్రభుత్వాన్ని నిల తీయం జరిగింది. ఈ సంఘటన జరిగి 79 రోజులు అయినా ప్రధానమంత్రికి చీమకుట్టినట్లుగా లేదు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన దారుణమైన సంఘటనను సిగ్గుతో అవమానంతో పరువుతో తీవ్ర నిరాశతో తలదించుకోవాలి. మణిపూర్‌లో ఆదివాసి మహిళలకు వెంటనే న్యాయం చేయాలి. ఆ పోకిరీలకు కేంద్ర ప్రభుత్వం రక్షణ కల్పించడం ఎందుకూ అధికార దాహంతో వ్యవహరించడం క్షమించరానిది. ఈ సంఘటనపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్య తీసుకోవాలని పద్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మండల టౌన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర పోరాట శిలి వడ్డేమాన్ శ్రీనివాస్: ఎంఏ ఎగ్బల్



ఆలేరు, జూలై 21, ప్రభాతవార్త:

నిత్య పోరాటశీలి కామ్రేడ్ వడ్డేమాన్ శ్రీనివాస్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఏగ్బాల్ సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్‌లు అన్నారు. స్థానిక పట్టణ కేంద్రంలో ఏసీరెడ్డి భవన్‌లో మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డేమాన్ నిరంతరం పోరాట శీలిగా జీవించారని అతను ఎప్పుడూ పేదల పక్షపాతిగా వ్యవహరించే వారని వృత్తిదారులకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారం కోసం ఆయన ముందుండే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్, సీఐటీయు పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి సుదగాని సత్యరాజయ్య, సీఐటీయు నాయకులు వడ్డేమాన్ విప్లవ్, భువనగిరి గణేస్, మోరిగాడి అశోక్, అంజయ్య, కటకం సుదర్శన్, మైలారం రమేష్, గజ్జల నరసింహులు, గనగాని రాజు, ఎర్ర రాజు, దండు నాగరాజు, ఎండి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ఆలేరు, జూలై 21, ప్రభాతవార్త:



ఆలేరు పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన, సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు రానున్న రెండు రోజుల్లో వాతావరణ శాఖ భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు ఇండ్ల నుండి బయటికి రాకుండా సమన్వయం పాటిస్తూ అంటు వ్యాధులకు ప్రజలు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఇతర అంశాలపై కౌన్సిలర్లతో చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ పి. చక్రపాణి, వైస్ చైర్మన్ మోరిగాడి మాదవి, కౌన్సిలర్ బేతి రాములు, రాయపురం నర్సింహులు, కందుల శ్రీకాంత్, సంగు భూపతి, కోఆప్షన్ మెంబర్ సీసా రాజేష్, అధికారులు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తుంగతుర్తి 21 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కో ఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏనెకుంట తండాలో కళా బృందంచే పరిసరాల పరిశుభ్రతపై పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వానకాలంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని ఈగలు,దోమలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచి నీటిని మరిగించి తాగాలని ఏ పూటకు ఆ పూట వేడిగా వండుకొని ఆహారం మాత్రమే తీసుకోవాలని, వాన చినుకును ఒడిసి పట్టి ఇంకుడుగుంతలోకి ఇంకెటట్టు చేయాలన్నారు. తడి చెత్త, పొడి చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలన్నారు. వానకాలం జబ్బులకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు భిక్షపతి, శ్రవణ్, శంకర్, సాయి, సుధాకర్, పల్స నిర్మల, స్రవంతి, రాధ, ప్రియదర్శిని, ఇందిరా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలి

నాగారం 21 ప్రభాతవార్త

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 23 ఏళ్ల క్రితం ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు సర్వే నెం.9లో 6 ఎకరాల ఇండ్ల స్థలాన్ని కొనుగోలు చేసి నేటికి ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు వ్యకాస నాయకులు కండె భిక్షం, పుల్లయ్య, పరందాములు, పద్మ, మహేశ్వరి, లక్ష్మి, శ్రీను, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాము, మహేందర్, సోమక్క తదితరులు ఉన్నారు.

## డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

ఆలేరు, జూలై 21, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ఉన్న మెయిన్ రోడ్‌పై డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం బీజేపీ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి కమిషనర్ చక్రపాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెయిన్ రోడ్డులోని హమాలీ యూనియన్ అడ్డా నుండి బస్టాండ్ ముందు ఉన్నటువంటి డ్రైనేజీలో నీల్లు కలిసేలా డ్రైనేజ్ నిర్మించాలని చిన్నపాటి వర్షానికి చిన్నపాటి వర్షానికే నీరు రోడ్డుపై ఏరులై పారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య స్పందించాలని కోరారు.

# జిపి కార్మికుల పట్ల ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి

*నాంపల్లి, జూలై 21 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె 16వ రోజుకు చేరింది. శుక్రవారం సమ్మెనుద్దేశించి ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం కార్మికుల పట్ల మొద్ద నిద్ర వీడాలన్నారు. వెంటనే పంచాయితీ కార్మికుల యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమ్మె విరమణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్యం లోపించి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున సత్వరమే సమ్మె విరమణకు ప్రభు త్వం చొరవ చూపాలన్నారు. పంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యల న్నింటిని పరిష్కరించి కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, హరికృష్ణ, వెంక టయ్య, యాదగిరి, స్వామి, శంకర్, జుమ్మిలాల్, గిరి, నిరంజన్, అక్బ ర్ అలీ, గణేష్, అరుణ, యాదమ్మ, పార్వతమ్మ, సులోచన పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని తహసీల్దార్‌కు ఫిర్యాధు

*మర్రిగూడ,జూలై 21 ప్రభాతవార్త*


పూర్వీకుల నుండి గ్రామకంఠంలోని బావి పూడ్చివేసిన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణా లను నిలిపివేయాలని అంతంపేట గ్రామస్తులు గట్టుప్పల్ మండలం తహసీల్దార్ లావణ్యకు శుక్రవారం ఫిరా ్యధు చేశారు. శంకరప్ప, శేఖర్, భద్రప్ప పూడ్చివేసిన బావి పరిధిలో తన స్వంత పట్టా భూమి అని తీర్మా నాలు చేపట్టారని ఫిర్యాధులో పేరొ ్కన్నారు. నాటి సర్పంచ్ రాచమళ్ల నరేందర్‌రెడ్డిని ఆ స్థలంలో అనుమతి కోసం ధరఖాస్తు చేసుకోగా గ్రామకంఠం స్థలంగా పర్మిషన్‌ను నిరాకరించారు. 2018లో సర్వేయర్ కొలిచి గ్రామ కంఠంగా నిర్ధారించినట్లు వినతిలో పేర్కొన్నారు. తక్షణం అక్రమ నిర్మాణాన్ని



నిలిపివేసి చట్టపరంగా చర్యలు చేపట్టాలని, గ్రామస్తుల సంతకాలతో కూడిన ఫిర్యాధును అందజేశారు. అంతకు ముందు గ్రామ సర్పంచ్ మారగోని శేఖర్‌గౌడ్, గ్రామ కార్యదర్శులకు కూడా ఫిర్యాధులు అందజేసినట్లు మాజీ ఉపసర్ప ంచ్ ఐతరాజు హనుమంతు, ఎంపిటిసి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈవిఎంలపై ప్రజలకు అవగాహన

*నిడమనూరు, జూలై 21 ప్రభాతవార్త*



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మొబైల్ వ్యాన్‌ను శుక్రవారం మండలంలో ప్రారంభించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అదే విధంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవిఎం ప్రదర్శన కేంద్రాన్ని డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుపై అవగాహనతో ఎలా ఓటు వేయాలో మానిటరింగ్ అధికారి రాధాకృష్ణ చూపించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్ఐ శంకర్, బాలు, ఉన్నారు.

## కాలుష్యం వెదజల్లే కంపెనీలు మాకొద్దు : కాంగ్రెస్ నేత పోటోళ్ల

*బీబీనగర్, జూలై 21 ప్రభాతవార్త*



ప్రజల అనారోగ్యంతో చెలగాటమాడే కాలుష్య కంపెనీలు మాకొద్దు అని కాంగ్రెస్ నేత పోటోళ్ల శ్యామ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని రాఘవాపురం గ్రామ పరిధిలోని తిరుమల ట్రేడింగ్ కంపెనీ నుంచి రపజలను కాపాడాలని కోరుతూ చేపట్టిన దీక్షలకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల ట్రేడింగ్ కంపెనీ నుంచి వెలువడే పొగ దుర్వాసనతో ప్రజలు తీవ్రంగా అనారోగ్య పాలౌతున్నారన్నారు. పరిశ్రమ యాజమాన్యం ప్రజా సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యమహరిస్తుందన్నారు. ఇకనైనా అధికారులు, కంపెనీ యాజమాన్యం స్పందించి కాలుష్య కోరల నుంచి ప్రజలు రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామ యువకులు, ప్రజలు తదితరులున్నారు.

## శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన నారబోయిన రవి

*మర్రిగూడ,జూలై 21 ప్రభాతవార్త*



తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ శుక్రవారం హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షలకు పైగా ఉన్న ముదిరాజ్‌లకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను తమ తరపున కోరాల్సిందిగా విన్నవించారు. తెలంగాణలో బలమైన సామాజికవర్గంగా ఉన్న ముదిరాజ్‌లకు అత్యధిక సీట్లు కేటాయిస్తే ప్రతి ఎమ్మెల్యే సీటును గెలిపించి చూపిస్తామని ఈ విషయాన్ని సీఎం కెసిఆర్‌కు తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలం మధు, పట్నం మాణిక్యం, ఇమ్మడి గోపి, పులిమామిడి రాజు, దినేష్, సందీప్, అల్లుడు జగన్ తదితరులు బండా ప్రకాష్ ముదిరాజ్‌ను కలిసిన వారిలో ఉన్నారు.




## రోడ్డు విస్తరణ 90ఫీట్లు లేదా 100ఫీట్లు విస్తరించాలి

**....స్థానిక ప్రజల విజ్ఞప్తి**



*చండూరు,21జులై,ప్రభాతవార్త:*

ఇటీవల చండూరు మున్సిపాలిటీకి మంజూరు అయిన రోడ్డు విస్తరణ మొత్తం 100ఫీట్లు లేదా90ఫీట్లు విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు. బస్టాండ్ నుండి హెచ్‌పి బంకు వరకు 100 ఫీట్లు అని స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో 90ఫీట్లు అని అధికారులు అంటున్నారు. ఇది ఇలాగే జరిగితే షాపుల యజమానులకు అధికారులకు మద్య వార్ జరిగే ప్రమాదం ఉంది. చౌరస్తాలో 90 ఫీట్లు రోడ్డు వేసి మాదగ్గర 100 ఫీట్లు ఏంటని కొంతమంది ఆంధోళ చెందుతున్నారు. ఇది గమనించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని, ఉంటే 90ఫీట్లైయినా ఉండాలి, లేదా 100ఫీట్లయినా ఉండేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బస్టాండ్‌లో ఉన్న కరెంటు బోర్డును మార్చండి

**....ప్రయాణికుల విజ్ఞప్తి**

*చండూరు,21జులై,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలో గల బస్టాండ్ లోపల విద్యుత్ బోర్డు స్విచ్‌లు, ఫీజులు లేకుండా ఉండటంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ బోర్డులో విద్యుత్ సరఫరా అవుతున్నా, దీని రక్షణలో మాత్రం విద్యుత్ అధికారులు విఫలం చెందారు. బస్‌లకోసం వేచి చూస్తున్న సందర్భంలో పొరపాటున తాము తగిలి కరెంటు షాక్‌కు గురవు తామేమోనని ప్రయాణికులు భయపడుతున్నారు. సంబందిత అధికారులు బోర్డుకు తగిన బాక్స్‌ను అమర్చాలని, విద్యుత్‌షాక్‌కు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*మాడ్గులపల్లి, జులై 21 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ చేస్తున్న నిరవధిక సమ్మెకు శుక్రవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని గత 16రోజులుగా రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం చర్చలకు పిలువకపోవడంతో శోచనీయమన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని, లేనియెడల పంచాయితీ కార్మికులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ, బిఎల్ఆర్ బ్రదర్స్ అండదండాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పందిరి వెంకటయ్య, బట్టు మాధవరెడ్డి, నాగవెల్లి మధు, పుట్టల కృపయ్య, ఆర్రవీందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మీరు ఇవ్వరు, ఇవ్వలేరు, ఇచ్చే వారిపై విమర్శలా..

## - రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి విమర్శలు






**నేరేడుచర్లటౌన్ జూలై 21 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇవ్వ లేదని, భవిష్యత్‌లో కూడా ఇవ్వ లేరని, ఇచ్చే వారిపై విమర్శలా అని హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో రైతువేదికలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి అభివృద్ధిమీద, వాస్తవంమీద అవగాహన లేక ప్రచారం కోసం వివాదాస్పదంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతుబంధు, రైతుబీమా, కెసిఆర్ కిట్టు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ తదితర పథకాలు అమలు చేయగలరాఅని ప్రశ్నించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ధరణి వలన రైతులు నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోగలగుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో నేడు దళారులు లేకుండా నేరుగా ప్రజలకు పనులు జరుగుతున్నాయని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ దిశగా పరిపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. సాగర్ ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాత వరుసగా 18సార్లు సాగు నీరు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలవలేని వారు ముఖ్య మంత్రి పదవికి పోటీపడటం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు 3 గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని కెసిఆర్ రైతు రాజ్యాన్ని కొనసాగిద్దామని అన్నారు. రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దే, తెలంగాణలో ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనలోకాంగ్రెస్ ఉందన్నారు. రైతులతో పెట్టుకున్న వాళ్లకు డిపాజిట్లు కూడా రావన్నారు. ఉచిత విద్యుత్‌కు ఉరి వేసేందుకు గాంధీ భవన్‌కేంద్రంగా జరుగుతున్న కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం సాగునీరు, నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో రైతులు మంచి పంటలు పండిస్తూ సుఖంగా జీవిస్తున్నారన్నారు. 24 గంటల కరెంటు ఇచ్చి సాగును సిఎం కెసిఆర్ పండగగా మార్చితే, ఈ కాంగ్రెసోళ్ల రైతుల పొట్ట కొట్టాలని చూస్తున్నారని ఆ గ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధరణి వద్దు, రైతుబంధు వద్దు అంటూ ఇప్పటికే రైతు వ్యతిరేక విధానాలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ ఇపుడు ఏకంగా ఉచిత కరెంట్‌ను ఎత్తేస్తామన్న క్రూరమైన ఆలోచనను బయట పెట్టుకుందన్నారు. ఈ సదస్సులో ఎంపిపి లక్ష్మమ్మ జ్యోతి భిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీ నారాయణ, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి ఛైర్మన్ కొనతం సత్య నారాయణరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటిఅప్పిరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, సహకార సంఘ ఛైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్, అనంతు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, మండల, పట్టణ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు లింగయ్య, పెద్ద సైదులు, వల్లంశెట్ల రమేష్‌బాబు, అన ప్పరెడ్డి నారాయణరెడ్డి, ఆకారం వెంకటేశ్వర్లు, నాగు నాయక్, అంబటి నాగయ్య పాల్గొన్నారు.

# రైతులు ఆదాయాన్నిచ్చే పంటలను సాగు చేసుకోవాలి

**మునగాల, జూలై 21 (ప్రభాతవార్త)**

రైతులకు ఆదాయాన్నిచ్చే పంటలను సాగు చేసుకునే విధంగా ఉద్యానశాఖ అధికారులు అవగాహన పరచాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన రైతు వేమూరి సురేష్ నూతనంగా నాటిన ఆయిల్‌ఫామ్ తోటను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చాలని, ఆ దిశగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయం ఇచ్చే పామాయిల్ తోటగలు పెంచాలని, రైతులు, అధికారులకు సూచించారు. ఇందుకు కావాల్సిన పూర్తి సహాయ సహకారం జిల్లా పరిపాలన యంత్రాంగం అందిస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 2450 ఎకరాల్లో



ఆయిల్‌ఫామ్ తోటలు సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరానికి గాను 9800 ఎకరాలు పామాయిల్ సాగు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. కొత్తగా వేస్తున్న తోటల్లో ప్రత్తి, మిర్చి, కూరగాయలు అంతర పంటలుగా సాగు చేస్తున్నారని వీటి వల్ల కూడా రైతుకు కొంత ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం కేటాయించిన లక్ష్యానికి గాను కావాల్సిన సుమారు 6 లక్షల మొక్కలు సిద్ధంగా మన జిల్లాలో రెండు నర్సరీల్లో సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఏడాది 500 ఎకరాల్లో ఇప్పటికే నాటు పెట్టడం జరిగిందని అలాగే 1785 ఎకరాల్లో 401 మంది రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని తెలిపారు. మాధవరం గ్రామంలో పామాయిల్ తోటలు, నర్సరీలను ఆయన పరిశీలించిన అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. బిందు సేద్యంపై రాయితీ, పామాయిల్ మొక్కలపై రాయితీ, నాలుగు సంవత్సరాల వరకు రాయితీలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్రీధర్‌గౌడ్, కన్న జగన్, పతంజలి ఆయిల్‌ఫామ్ కంపెనీ జిల్లా మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తిపంటకు ప్రాణం పోసిన వర్షం

## వర్షాలతో రైతన్నలు హర్షం

## ఊపందుకున్న వ్యవసాయ పనులు

**వేములపల్లి, జూలై 21 (ప్రభాతవార్త)**

వానాకాలం సీజన్ ప్రారంభం నుంచి వరుణుడు ముఖం చాటేయడంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వ్యవసాయ రంగంపై తీవ్రమైన ప్రభావం చూపాయి. మూడు నాలుగు రోజుల నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగురోజులుగా కురుస్తున్న వర్షంతో పత్తిపంటకు ప్రాణం వచ్చింది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో రైతులు వరినాట్లు వేసేపనిలో నిమగ్నమయ్యారు. విద్యుత్ బోర్లు బావుల కింద సాగుచేస్తున్న రైతులకు వర్షం ఆపద సమయంలో ఆపన్నహస్తం అందించినట్లయ్యింది. పత్తిచేలల్లో కలుపు మొక్కలు తొలగింపు, వరినాట్లను వేసే రైతులు బిజీ అయ్యారు. కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు కొరత ఏర్పడింది. దీంతో రైతులు వ్యవసాయరంగంపై సాధించిన నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వినియోగించుకుంటున్నారు. వరినాట్లు వేసేందుకు యంత్రాలను వినియోగించి తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో వరినాట్లువేసి సమయంతోపాటు పెట్టుబడి తగ్గుతుంది. నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఎడమకాల్వకు నీటిని విడుదల చేయకపోవడంతో ఆయకట్టు కింది రైతులు వరినార్లు వేసి సాగునీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారు.



# కోదాడ డిఎస్పీగా ప్రకాష్‌యాదవ్

**కోదాడ టౌన్, జూలై 21 (ప్రభాతవార్త)**



కోదాడ డిఎస్పీగా బి. ప్రకాష్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు తమకు సహకరించాలన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. డివిజన్ పరిధిలోని సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు డిఎస్పీకి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఓటర్ల జాబితా నమోదుపై బిఎల్ఓలకు శిక్షణ

**వేములపల్లి, జూలై 21 (ప్రభాతవార్త)**



భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారం ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని మిర్యాలగూడ ఆర్‌డిఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి చెన్నయ్య అన్నారు. శుక్రవారం వేములపల్లి ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల పరిధిలోని బూత్‌లెవల్ అధికారులకు, పర్యవేక్షకులకు ఓటరు నమోదు మార్పులు, చేర్పులు, బిఎల్ఓ యాప్ నిర్వహణ తదితర అంశాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండటం అనేది రాజ్యాంగ విరుద్ధమన్నారు. అందుకే స్పెషల్ సమ్మర్ రివిజన్ ఏర్పాటు చేసి బిఎల్ఓలకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రతి బిఎల్ఓ తమ పరిధిలో ఉన్నటువంటి అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8లకు సంబంధించిన ఓటర్ల నమోదుపై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులులేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ వెంకటేశం జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు గుడపాటి కోటయ్య, జనార్ధన్, సైదిరెడ్డి, నాయబ్ తహశీల్దార్ నిర్మలాదేవి, ఎంఆర్‌ఓలు మహేందర్ రెడ్డి, ఫాతిమా, జైపాల్, లక్ష్మీలతతోపాటు సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపిపి అనంతరాజు

**మర్రిగూడ, జూలై 21 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను మాజీ ఎంపిపి అనంత రాజు శుక్రవారం హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాన్ని ఐటి సెక్టార్‌లో దేశంలోనే అగ్రభాగాన నిలిపిన అగ్రగణ్యుడు అన్నారు. భావితరాలకు మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. అనంతరం మంత్రి కెటిఆర్‌ను ఆయన శాలువాతో సన్మానించారు.